సప్తగిరి రియల్ ఎస్టేట్స్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 21 | సంచిక : 44 | వెల : 4 | సోమవారం 09 ఫిబ్రవరి 2026 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి: సీఎం రేవంత్

## ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

**వరంగల్ :**ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ అని అన్నారు. తొలి తెలంగాణ, మలి తెలంగాణ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారని తెలిపారు. ఈ మేరకు భూపాలపల్లి బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు."తెలంగాణ ఉద్యమంలో కర్త, క్రియా గా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వ్యవహరించారు. తెలంగాణ ను సాధించ డంలో ముందుభాగంలో నిలబడ్డ ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డ. నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు ఈ దేశానికే ఆదర్శంగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పాల్గొన్నారు. ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారు" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు



చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసి న తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం. కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలి.. అని అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు..తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డు ను రద్దు చేస్తాం. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చొబెట్టాలి. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేసి కాంగ్రెస్ జెండాను మోయడం వల్లనే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులది. వారికి నష్టం కల్గించే పనిచేయం. 217 డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తుంది. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు. డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మాటలు చెప్పాడు.. అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.వెయ్యి ఎకరాల్లో కేసీఆర్ ఎర్ర వల్లిలో , 100 ఎకరాల్లో జన్వాడ లో కేటీఆర్ , హరీష్ రావు, కవిత, సంతోష్ రావులకు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు. ఒక్క కేసీఆర్ క్లాస్ మెంట్ జాహంగీర్ కు మాత్రమే ఇప్పటి వరకు ఏమీ రాలేదు. టీవీలు, పేపర్లు, వేల కోట్ల రూపాయల వ్యాపారాలు కేసీర్ కుటుంబానికి వచ్చాయి..కాని పేదలకు డబల్ బెడ్రూం ఇళ్లు రాలేదు. ఏడాదికి 2 లక్షల ఇళ్లు కడితే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే అవకాశం కేసీఆర్ కు ఉండేది.

## ట్రంప్ మోడీ ట్రేడ్ డీల్..దేశవ్యాప్త నిరసనలు
## మోదీ సర్కార్ కు రైతుసంఘాల అల్టిమేటం



**అమెరికా :**భారత్, అమెరికా ట్రేడ్ డీల్ రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తుందని రైతుల నుండి విముఖత వ్యక్తం అవుతుంది. భారత దేశం, అమెరికా మధ్య కుదరనున్న వాణిజ్య ఒప్పందంపై పలు రైతు సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. ఈ ఒప్పందం ద్వారా భారత వ్యవసాయ రంగం తన మనుగడను కోల్పోతుంది అని, ఇండియాలోని వ్యవ సాయ రంగం అమెరికా కార్పొరేట్ కం పెనీల వశమవుతుందని వారు ఆరోపిం చారు.దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపుదీనికి నిరసనగా, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎమ్), అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)తో పాటు అనేక రైతు సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి.ఈ వాణిజ్య డీల్ భారతీయ వ్యవసాయ రంగాన్ని అమెరికా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమేనని రైతు సంఘాల నాయకులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా రైతుల భారీ నిరసనలుఒప్పందంపై ఆయన చేసిన ప్రకటనలు వాస్తవ దూరంగా ఉన్నాయని పేర్కొంది. ఈ డీల్‌పై సంతకాలు చేయవద్దని ప్రధాని నరేంద్ర మోదీని కోరిన ఎస్‌కేఎమ్, అలా జరగనిపక్షంలో దేశవ్యాప్తంగా భారీ నిరసనలు ఉంటాయని హెచ్చరించింది. భారత సర్కార్ ఈ డీల్ విషయంలో రైతాంగానికి నష్టం చేసే చర్యల విషయంలో పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు.డీల్ తో భారత్ డెయిరీ రంగంపై తీవ్ర ప్రభావంఅమెరికా నుండి వచ్చే మొక్కజొన్న, సోయాబీన్ నూనె వంటి పశుగ్రాస ఉత్పత్తుల దిగుమతి కారణంగా భారత మార్కెట్‌పై, ముఖ్యంగా డెయిరీ రంగంపై దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావం చూపుతుందని అఖిల భారత కిసాన్ సభ పేర్కొంది. ఈ ఒప్పందంతో అమెరికా, ఐరోపా సమాఖ్య ఆర్థిక వ్యవస్థలకే అధిక ప్రయోజనమని అభిప్రాయం వ్యక్తం చేసింది. భారతదేశానికి పెద్దగా ఉపయోగం లేదని అభిప్రాయం వ్యక్తం చేసింది.ట్రంప్, మోదీ దిష్టిబొమ్మల దహనంతమ నిరసనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీల ప్రకటించారు.

## మంత్రి ఉత్తమ్ మీటింగ్..
### అంతిమ యాత్రను ఆపేసిన కోరుట్ల ఖాకీలు



**కోరుట్ల :**స్వామి భక్తి ఎక్కువైతే అనూహ్య రీతిలో షాకులు ఎదురవుతాయి. ఇలాంటి ఉదంతాలతో ఉన్న మైలేజీ పోయి డ్యామేజ్ మిగిలుతుంది. తమకు సంబంధం లేకుండానే వివాదాల్లో ఇరుక్కొని ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు కొందరు రాజకీయ నేతలు. ఇప్పుడు అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలీసులు ప్రదర్శించిన స్వామిభక్తితో ఎలాంటి తిప్పలు ఎదురవుతాయన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది ఈ ఉదంతం. మంత్రిగారి కార్నర్ మీటింగ్ పేరుతో.. ఆ మార్గంలో వస్తున్న అంతిమ యాత్రను సైతం అరగంట పాటు ఆపిన వైనం ఇప్పుడు వివాదంగా మారింది. అసలేం జరిగిందంటే..జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అసలే మంత్రిగారు.. అందునా రాష్ట్రంలోని పవర్ ఫుల్ మంత్రుల్లో ఒకరైన మంత్రి కావటంతో ఆయన మీటింగ్ కు గట్టిగా బందోబస్తు ఏర్పాటు మొహరించారు.

# కేసీఆర్ కు కానుకగా ఇస్తాను
## హరీష్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ :**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. మెజార్టీ స్థానాల గెలుపు మూడు ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారుతోంది. హోరా హోరీ ప్రచారంలో ముఖ్య నేతలు బిజీగా ఉన్నారు. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. రెబల్స్ ను బుజ్జగించటం పార్టీలకు సమస్యగా మారింది. దీంతో.. రెబల్స్ ఎంత మేర నష్టం చేస్తారనే టెన్షన్ పెరిగిపోతోంది. ఇదే సమయంలో బీఆర్ ఎస్ నేత హరీష్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కరంగా మారాయి.ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు.హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. సీఎం రేవంత్ పాలనలో బస్సు తప్ప మిగతాదంతా తుస్సు అని ఎద్దేవా చేశారు. ఆడవాళ్లకు ఫ్రీ బస్సు అని చెప్పి,



వాళ్ల భర్తలకు మాత్రం డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారని ధ్వజమెత్తారు. ఏం మంచి పని చేశామని ఓట్లు వేయమని అడుగుతారని ప్రశ్నించారు. రేవంత్ నోటి వెంట బూతులు తప్ప మంచిమాటలు రావడం లేదని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదు.. ఒక్కొక్కరికి రూ.52వేలు బాకీ పడ్డారని అన్నారు. అవ్వాతాతలు మీకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు రూ.52 వేలు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు. కేసీఆర్ కిట్ బంద్, బతుకమ్మ చీరలు బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్.. అన్నీ బంద్ పెట్టి పాలనను గాలికొదిలేశారని హరీశ్‌రావు విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రావటం ఖాయం సదాశివపేట, సంగారెడ్డిలో మంచి ఆస్పత్రులు కట్టామని హరీశ్‌రావు తెలిపారు. బిడ్డ పుడితే రూ.13 వేలు ఇచ్చి అంబులెన్స్‌లో జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించామని పేర్కొన్నారు. సదాశివపేటలో మంచినీటి కష్టాలు తీర్చింది కేసీఆర్ అని తెలిపారు.

# మేం ఆ పని చెయ్యం..
## మున్సిపల్ ఎన్నికలలో హీటెక్కిస్తున్న ప్రతిజ్ఞలు



**కరీంనగర్ :**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీలో ప్రతిజ్ఞల పర్వం కొనసాగుతుంది. ఒక పార్టీలో గెలిచి, ఇంకో పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న 'ఆయా రాం-గయా రాం' సంస్కృతితో రాజకీయాలు కలుషితమవుతున్న తరుణంలో, గెలిచిన తర్వాత పార్టీని వీడబోమని, బీజేపీలోనే కొనసాగుతామని కార్పొరేటర్ అభ్యర్థులతో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రతిజ్ఞ చేయించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.కరీంనగర్ కార్పోరేషన్ ఎన్నిక బండి సంజయ్ కు కీలకంకరీంనగర్ నగర పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకం కాగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఇది మరింత కీలకంగా మారింది. దీంతో ఆయన జోరుగా ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న బండి సంజయ్ స్ట్రీట్ కార్నర్ మీటింగులు, ఎన్నికల ప్రచార సభల్లో స్వయంగా బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు.ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ కార్పొరేటర్లుపార్టీకి అంకిత భావంతో పని చేస్తామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని అభ్యర్థులతో ప్రమాణం చేయిస్తున్నారు.. గెలిచిన తర్వాత పార్టీ మారబోమని, కరీంనగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. పబ్లిక్ మీటింగ్స్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నారు. ప్రజలకు బీజేపీ కార్పొరేటర్లు నిజాయితీగా సేవ చేస్తారని ఈ ప్రతిజ్ఞల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు.ఏమని ప్రతిజ్ఞ చేయించారంటే...అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తర్వాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, పార్టీ కోసం నిజాయితీతో, నిబద్ధతతో, అంకిత భావంతో పని చేస్తానని దైవ సాక్షిగా, నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను" అంటూ ప్రతిజ్ఞలు చేస్తున్నారు.ప్రతిజ్ఞలపై బండి సంజయ్ ఏమన్నారంటేఈ ప్రతిజ్ఞల పర్వం స్పష్టం చేశారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు
### వైసీపీ అనూహ్య నిర్ణయం



**అమరావతి :**ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. లడ్డూ వివాదం ఇప్పుడు రాజ కీయ రచ్చగా మారింది. వైసీపీ నేతల ఇళ్లపై టీటీడీ కేడర్ దాడులతో ఆ పార్టీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వాన్ని నేరుగా టార్గెట్ చేస్తున్నారు. లడ్డూ వివాదంలో తాజా ఆరో పణల పై సుప్రీంను ఆశ్రయించాలని వైసీపీ తాజా గా నిర్ణయించింది. ఇక.. ఇటు స్థా నిక సంస్థల ఎన్నికల దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేసింది. షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఇదే సమయంలో ఈ ఎన్నికల వేళ వైసీపీ అనూహ్య నిర్ణయం దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముందుగా ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు జరుగుతోంది. అటు కేంద్రం సెన్సెస్ ప్రారంభిస్తున్న వేళ ఎన్నికల నిర్వ హణ కొనసాగుతుందా లేదా అనే సందేహం అధికార వర్గాల్లో ఉంది. దీని పైన స్పష్టత కోరినట్లు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణకు సాంకేతి కంగా ఎలాంటి ఇబ్బందులు లేకపోతే.. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏప్రిల్ నెలాఖరు లోగా ముందుగా పంచాయితీ ఎన్నికలు నిర్వహించేలా కసరత్తు కొనసాగుతోంది.

## బాబాయ్ నిజం ఒప్పుకున్నాడు..
## అబ్బాయ్ ఎప్పుడు

: ఎంపీ అప్పల నాయుడు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంలో టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీ జరిగిందని ఇప్పటికైనా వైవీ సుబ్బారెడ్డి అంగీకరించడం సంతోషకరమని, అయితే ఆయన చెబుతున్న కుంటి సాకులు విడ్డూరంగా ఉన్నాయని ఆయన ఇవాళ ఢిల్లీలో విమర్శించారు.నిజాలు ఒప్పుకున్న బాబాయ్.. జగన్ సమాధానం చెప్పాలిఢిల్లీలో మీడియాలో మాట్లాడిన ఎంపీ అప్పలనాయుడు, వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. 'బాబాయ్ నిజాలు ఒప్పుకున్నారు, మరి అబ్బాయ్ (జగన్) ఇప్పుడేమంటారు తప్పు జరిగిన మాట వాస్తవం కాబట్టి జగన్ వెంటనే ప్రజలకు క్షమా పణ చెప్పాలి' అని అప్పల నాయుడు డిమాండ్ చేశారు. సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి శాంపిళ్లు పంపినట్లు అంగీకరించిన సుబ్బారెడ్డి, దాని రిపోర్టు గురించి తనకు తెలియదనడం పచ్చి అబద్ధమని మండిపడ్డారు. ఆ నివేదికను సుబ్బారెడ్డి కావాలనే తొక్కిపెట్టారని ఆరోపించారు. నకిలీ నెయ్యి వెనుక అసలు నిజం ఇదే..నిబంధనలు సడలించి చేశారు.

## ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై
# రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి

**హనుమకొండ, ఫిబ్రవరి 08:** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలూచీ లేకపోతే దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూటిగా సవాల్ విసిరారు. ఆదివారం హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ పనేనని ఆరోపించారు. చలికాలంలో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరుగుతాయా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో ఆధారాలు మాయం చేసేందుకు కుట్ర జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ తూతూమంత్రంగా వివరణ ఇచ్చారంటూ మండిపడ్డారు.ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకునేందుకే ఇలా చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు



కేటీఆర్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో అంతా బిజీగా ఉన్న

సమయంలో కుట్ర చేశారని విమర్శించారు. ముడంతస్తుల భవనంలో మంటలార్పేందుకు 3 గంటల సమయం పడుతుందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం జరిగినపుడు కార్యాలయంలో విధుల్లో ఎవరూ లేకపోవడమేంటని ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. సీఎం కింద ఉన్న శాఖలో ఇలా జరగడమంటే.. ఏమనుకోవాలన్నారు. విచారణ చివరి దశకు రావడంతో సాక్ష్యాలు మాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఒక క్రిమినల్ ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలకు తెలిసిందన్నారు. 2015లో కెమెరాల ముందు నగదుతో దొరికింది రేవంత్ రెడ్డి కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. జై తెలంగాణ అని నినాదం చేయని వ్యక్తి.. న్యూఢిల్లీలో నగదు బ్యాగ్‌లు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. పోలీసులను ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిగా వాడుకుంటున్నారని సీఎం రేవంత్ వైఖరిపై మండిపడ్డారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి :

**- ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ కార్మిక వర్గానికి పిలుపు**



**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి-8, ( న్యూస్ 9) :** నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు, వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కమిటీ పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా కేంద్రం మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను తీసుకువస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఐఎఫ్టియు నాయకులు శ్రేణులు బి అశోక్ చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, జీ మల్లేశం, ఎం దుర్గయ్య, టీ రాయ మల్లు, డి బుచ్చమ్మ, బండ పద్మ, ఎడ్ల రవికుమార్, ఎం కాంతయ్య, ఎం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్స్ లిప్ లను డౌన్లోడ్ చేసుకోవచ్చు : నగరపాలక కమిషనర్

**పెద్దపల్లి, గోదావరిఖని, (న్యూస్ 9) :**
ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తమ పోలింగ్ కేంద్రం చిరునామా, ఓటర్ క్రమ సంఖ్య తెలుసుకోవడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆధ్వర్యంలో ఓటర్ స్లిప్పులను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు ఆన్ లైన్ లో కూడా ఈ ఓటర్ స్లిప్పులను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నికల సంఘం వెబ్ సైట్ సందర్శించి డౌన్ లోడ్ ఓటర్ స్లిప్ బై ఎపిక్ ఐ డి అర్బన్ 2025 విండో తెరిచి జిల్లా, మునిసిపాలిటీ, వార్డు, ఎపిక్ ఐడి అనగా ఓటర్ గుర్తింపు కార్డు నెంబర్అనే లింక్ తో నేరుగా వెబ్ సైట్ లో పై వివరాలతో డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. అలాగే టి పోల్ యాప్ ద్వారా కూడా ఓటర్ స్లిప్ పొందవచ్చని, ఈ స్లిప్ తో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఒరిజినల్ గుర్తింపు కార్డు కార్డు చూపించి సులభంగా పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు.

# చండూరు గడ్డ.. కాంగ్రెస్ అడ్డా:

**- 9వ వార్డులో కలిమికొండ పారిజాత జనార్ధన్ విస్తృత ప్రచారం**
**- ఆదరణ చూస్తుంటే 9వ వార్డులో కాంగ్రెస్ గెలుపు తథ్యం**




**?చండూరు ఫిబ్రవరి 8 (న్యూస్:9)** చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కంచుకోటగా మార్చడమే లక్ష్యమని, 9వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కౌన్సిలర్ అభ్యర్థి కలిమికొండ పారిజాత జనార్ధన్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆది వారం ఆమె 9వ వార్డులోని పలు కాలనీలలో విస్తృత పర్యటన చేశారు. ఇంటింటికీ తిరుగుతూ.. ప్రతి గడపను తాకుతూ 'చేయి' గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం ఈ సందర్భంగా కలిమికొండ పారిజాత జనార్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే వార్డు సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని, 9వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలే తన ఎజెండా అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవకురాలిగా పని చేస్తానని తెలిపారు. ప్రజల నుండి అపూర్వ స్పందన ప్రచారంలో భాగంగా ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ చూస్తుంటే కాంగ్రెస్ గెలుపు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ముఖ్య , కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

# ప్రజలే బుద్ధి తెచ్చుకోవాలా..?

**- కేటీఆర్ అహంకారం తగ్గించుకో**
**- మాయ మాటలు మీరు చెప్పారనే ప్రజలు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టిండ్రు**
**- అభివృద్ధి గురించి ఒక్క మాట చెప్పలేని కేటీఆర్ లైట్లు పెట్టామనడం సిగ్గు చేటు**
**- మునిసిపల్ మంత్రిగా ఉండి వర్ధన్నపేటకు ఎన్ని నిధులు మంజూరు చేశావ్**
**- తండాలపై ప్రేమ ఒలకబోస్తున్న మీరు ఆనాడు వద్దంటున్నా ఎందుకు కలిపారు**
**- ఆసుపత్రి పై అడ్డగోలు మాటలు మాట్లాడుతున్న కేసిఆర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?**
**- అభివృద్ధి చేసింది.. చేసేది .. చేయబోయేది ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**- యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట:** మాయ మాటలు చెప్పి బూటకపు హామీలిచ్చి ప్రజల నడ్డి విరిచి పదేళ్లు ప్రజలకు పంగనామాలు పెట్టిన బీ.ఆర్.ఎస్ ను సాధారణ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టి ఇంటికి సాగనంపినా బీ.ఆర్.ఎస్ నాయకత్వంలో, నాయకుల్లో ఏ మాత్రం ఆహంకారం తగ్గకుండా మాట్లాడుతున్నారని నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ వర్ధన్నపేట యంవజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. ఆదివారం బీ.ఆర్.ఎస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన -వర్ధన్నపేట మునిసిపాలిటీ సెంటర్లో ఏర్పాటు చేసి పబ్లిక్ మీటింగ్లో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై యాకాంతం తీవ్రంగా స్పందించారు. ఈ సంధర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా యాకాంతం మాట్లాడుతూ 10 ఏండ్లలో అంతులేని అభివృద్ధి చేశామని తప్పుడు మాటలు మాట్లాడుతున్న కేటీఆర్ మునిసిపాలిటీ పరిధిలో బీద ప్రజలకు ఒక్క ఇళైనా కట్టిచ్చావా..? ఎందుకు చెప్పలేక పోయావని అన్నారు. అధికారంలో వచ్చిన రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బీద ప్రజలకు స్థానికంగా ఉన్న వర్ధన్నపేట ప్రజలకు పార్టీలకతీతంగా బీద ప్రజలను అర్హులుగా గుర్తించి ఇళ్లు మంజురు చేసి నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి నిరూపిస్తే తలెక్కడ పెట్టుకుంటావ్ కేటీఆర్ అధికారం పోయినా ఇంకా అంధకారంలోనే ఉండి కేటీఆర్ మాట్లాడుతున్నారని యాకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏండ్ల పాలనలో చీకటి రోజులను బీదలకు మిగిల్చిన బీఆర్ఎస్ పాలనను వద్దనుకుని ప్రజా పాలన తెచ్చుకున్న ప్రజలను బుద్ధి తెచ్చుకోవాలని కేటీఆర్ మాట్లాడడం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకత్వం యొక్క అహంకారానికి ప్రతీకలని యాకాంతం దుయ్యబట్టారు. 10 ఏండ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకుండా బీదలను గోస పెట్టుకున్న బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడడం వల్లనే రాష్ట్రంలో లక్షలాది రేషన్ కార్డులు పంపిణీ చేసి నేడు 3 కోట్లకు పైగా కుటుంబాలకు ప్రతి ఒకక్కరికి సన్నబియ్యం ఇవ్వడం జరుగుతున్నదని యాకాంతం అన్నారు.బీఆర్ఎస్ చీకటి పాలన అంతంమువ్వడంతోనే రాష్ట్రంలో ఇండ్లు లేక అనేక సమస్యలను ఎదుర్కోంటున్న లక్షలాది కుటుంబాలు నేడు ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పక్క ఇళ్లను ఎలాంటి పైరవీలు లేకుండా ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా ఆత్మగౌరవాన్ని నిలుపుకునేలా ఇండ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. 10 ఏండ్లలో నిరుద్యోగులకు కన్నీరు పెట్టించిన బీఅర్ఎస్ పాలకుల పీడ విరగడవ్వడంతోనే ప్రజా పాలనలో వచ్చిన రెండేళ్ల పాలనలోనే 70 వేల ఉద్యోగాలను ఇవ్వడంతో పాటు గత 15 సంవత్సరాలుగా నిర్వహించిన గ్రూప్ 1 ఉద్యోగాలను నిర్వహించి నిజమైన నిరుద్యోగుల పక్షంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని యాకాంతం గుర్తు చేశారు.
రైతులకు ఏదో చేశామని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ వరి వేసుకుంటే ఉరి అన్ని విషయాన్ని మరిచిపోయి సిగ్గు లేకుండా రైతులపై లేని ప్రేమను ఒలకపోయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో రైతులకు నిజమైన న్యాయం జరిగిందని. బిఆర్ఎస్ పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఋణవిముక్తులను చేసి సన్న వడ్లను పండిస్తున్న రైతులకు క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తండాలపై ప్రేమ ఒలకబోస్తున్న మీరు అనాడు వద్దంటున్నా ఎందుకు కలిపారువర్ధన్నపేట మునిసిపాలిటీలో బీఆర్ఎస్ ఓటమి ఖాయమవ్వడంతోనే బీ.ఆర్.ఎస్ తండాలను వేరు చేస్తామని చెప్పడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఎన్నికలకు ముందే ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇస్తేపిచ్చి నూటలు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఓటమి ఖాయమవ్వడంతో దిక్కులేక తండాలను మునిసిపాలిటీ నుండి వేరు చేస్తున్నామని మాట్లాడుతున్నారని యాకాం తం అన్నారు. నాడు మునిసిపాలిటీ ఏర్పాటు చేసే క్రమంలోనే తండాలను కలపొద్దని ప్రజలు మొత్తుకున్నా వారి అభ్యర్థనలను పట్టించుకోకుండా అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలే ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు చేయడం కాదు ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని అన్నారు.

# సింగరేణి ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

**= కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు : ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్**



**పెద్దపల్లి బ్యూరో, (న్యూస్ 9) :**
గత 10 ఏళ్లలో సింగరేణిని ముంచిన బీఆర్ఎస్కు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావ్ సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టించేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జనక్ ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తెలిసిన వారి బంధువులకు కాంట్రాక్టులు ఇచ్చిందన్న హరీశ్ రావ్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే రాజకీయ సమీపత, బంధుప్రీతి ఆధారంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో టెండర్లు కేటాయించబడ్డాయని స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాల్లో సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ పార్టీకి సింగరేణి కార్మికుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిల విషయమై అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని హరీశ్ రావును నిలదీశారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీఆర్ఎస్కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కార్మికులు, ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి నాయకులు శ్రేణులు జెట్టి శంకర్ ధర్మపురి, సమ్మయ్య, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, నరేందర్, స్వామి, సెంట్రల్ నాయకులు తిరుపతి రాజు, మనోజ్, రాపర్తి శ్రీనివాస్, శంకర్ రావు, సత్యనారాయణ, మహేష్ పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటెయ్యండి

**= పోగుల వకుళ ను గెలిపించండి : 37వ డివిజన్ లో మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రచారం**

**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :**
420 హామీలు 6 గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో స్థానిక 37 డివిజన్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంచార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 37వ డివిజన్లో కారు గుర్తుతో కార్పొరేటర్ అభ్యర్థిగా పోగుల వకుళ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వకుల డివిజన్లో గెలిస్తే అభివృద్ధి ప్రజా సంక్షేమంలో ముందుంటుంది అన్నారు. చదువుకున్న వ్యక్తిగా పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఆలోచిస్తూ సేవ దృక్పథంతో డివిజన్ లో పోగుల వకుళ ను కార్పొరేటర్ గా గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 37వ డివిజన్ లో కార్ గుర్తుతో పోటీ చేస్తున్న వకుళ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం సేవ చేయడానికి కారు గుర్తుతో పోటీలో ఉన్నట్లు ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్ లో ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.





# పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాట్లపై సమీక్ష : అదనపు కలెక్టర్ అరుణశ్రీ






**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :** ఫిబ్రవరి 11 న మునిసిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు , సిబ్బందితో సమీక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగు నీరు , మరుగు దొడ్లు , విద్యుత్ దీపాలు , చక్రాల కుర్చీలు తదితర కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు . అలాగే ఓటర్ల సహాయార్థం హెల్ప్ డెస్క్ , వైద్య శిబిరం తో పాటు అవసరమైన సేవలు అందించడానికి వలంటీర్లను కూడా సిద్దంగా ఉంచాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , ఆర్ ఓ ఆంజనేయులు , డి . ఇ శాంతి స్వరూప్ , ఎ ఇ జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టం కట్టండి - డి సి సి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**చండూరు ఫిబ్రవరి 8 (న్యూస్:9)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని డి సి సి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. ఆదివారం స్థానిక చండూరు మున్సిపాలిటీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ... సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఆర్టీసీ ఉచిత ప్రయాణం.2 లక్షల రూపాయల రుణమాఫీ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.200 యూనిట్ల ఉచిత కరెంట్.వంటి పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా రేవంత్ సర్కారు నిలిచిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి లు దొంగ హామీలతో సంపదను దోచుకోవాలని చూస్తున్నాయని, వారు గెలిస్తే అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో చండూరు మున్సిపాలిటీలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి జరగబోతోందని, అందుకే వారి నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. చండూరు మున్సిపాలిటీ 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి, కలిమికొండ పారిజాత జనార్ధన్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి మావోయిస్టు చందర్ మృతదేహం కన్నీటి పర్యంతమైన ఇస్రోజీవాడి

**కామారెడ్డి, ఫిబ్రవరి 8:** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు నేత లోకోటి చందర్ అలియాస్ స్వామి మృతదేహం (ఆదివారం) ఆయన స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడికి చేరుకుంది. చందర్ మృతదేహాన్ని చూడగానే కుటుంబసభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నివాళుర్పించిన పౌరహక్కుల సంఘాల నేతలుచందర్ అంత్యక్రియల నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఇస్రోజీవాడికి తరలివచ్చారు. చందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దశాబ్దాలుగా ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.'ఆపరేషన్ కగార్' నిలిపివేయాలిఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గడ్చిరోలిలో జరిగిన ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్ పూర్తిగా బూటకమని వారు ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలను, విప్లవకారులను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని నినదించారు.ప్రభుత్వాలు తుపాకీ గుళ్లతో సమస్యలను పరిష్కరించలేవని, నిర్బంధాలను ఆపాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. భారీగా తరలివచ్చిన జనం మధ్య మావోయిస్టు చందర్ అంత్యక్రియలు నిర్వహించారు.

# కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టే



**సూర్యాపేట జిల్లా, ఫిబ్రవరి 08 :** బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం వాడవాడల జోరుగా కొనసాగుతోంది. సూర్యాపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జనాలు గులాబీ దండుకు బ్రహ్మరథం పడుతున్నారు. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికి మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రెండేళ్లలో అభివృద్ధి శూన్యం.. అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చింద్రు.. కేసీఆర్ ఇచ్చినయే కోతలు పెడుతున్నరు తప్ప కొత్తగా ఏమన్నా ఇచ్చింద్రా.. ? అని ప్రశ్నించారు. రూ.2 వేల పెన్షన్ రూ.4 వేలు చేస్తామన్నారు .మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలన్నరు. ప్రతీ విద్యార్థి చదువుకు అకౌంట్లో రూ.5 లక్షలు పడ్డాయా..? జాబ్ క్యాలెండరుతో మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు అన్నరు. .రూ.10 వేలు రైతుబంధు రూ.15 వేలకు పెంచుతామన్నరు.రైతు బీమా, సన్నోడ్లకు బోనస్ విషయంలోనూ రైతులకు మొండిచెయ్యే..ఆడపిల్ల పెండ్లికి కేసీఆర్ ఇచ్చిన లక్ష తప్ప..^లం బంగారం ఇయ్యకనే పాయె..ఇలా కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల ప్రజలను మోసం చేసింది..రెండేళ్లుగా తట్టెడు మట్టిపొయ్యని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లడుగుతుందన్నారు.కాంగ్రెసోళ్లు ఏం సాధించారని ఓట్లడుగుతున్నారో నిలదీయండి..వాళ్లు రెండేళ్లలో పెంచి పోషించినవి ఏమిటో మీ అందరికి తెలిసిందే..కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అవినీతి పెరిగింది తప్ప.. రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు..కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టేనన్నారు జగదీష్ రెడ్డి.పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్దే మీ కండ్ల ముందు కనబడుతుంది..అందుకే అభివృద్ధికి చిరునామాగా ఉన్న కారు గుర్తుకు ఓటెయ్యండి. అన్నివార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండని జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ట్రైకార్ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



**హైదరాబాద్, ఫిబ్రవరి 08** ఇళ్లు లేని పేదలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. తెలంగాణలో త్వరలోనే మున్సిపాలిటీలలోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం లేనివారికి జీ ప్లస్ 2 తరహాలో నివాసాలు నిర్మించి ఇస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేస్తోందన్న ఆయన.. రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే సగానికి పైగా జిల్లాలలో నిర్మాణ పనులు మందకొడిగా జరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో 53 శాతం మాత్రమే పురోగతిలో ఉన్నాయని లెక్కలు చెప్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో ఏప్రిల్ నుంచి మళ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయిస్తున్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌ని మినహాయించి తెలంగాణ వ్యాప్తంగా 3,69,014 ఇళ్లను కేటాయించారు. ఇందులో రెండున్నర లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తైంది. మిగతా ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం.. ఇళ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకూ 4 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసింది. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ఈ నిధులు విడుదల చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక కొరత కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అలాగే ఇటుక, ఉక్కు, సిమెంట్ ధరలు పెరగటం కూడా ఓ కారణంగా భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో పలు సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆశించినంత వేగంగా జరగడం లేదని తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో భారీ స్కాం.. రూ. 270 కోట్ల మోసం




**హైదరాబాద్, ఫిబ్రవరి 8 :** కూకట్‌పల్లిలో రియల్ ఎస్టేట్ పేరుతో పలువురు బాధితులను వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ మోసం చేసింది. బాధితులు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) అధికారులకి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో ఈ సంస్థపై అధికారులు కేసు నమోదు చేశారు.పోలీసుల చర్యలు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి వై జంక్షన్ సమీపంలో వైట్ వాటర్స్ పేరుతో అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఈ సంస్థ, వందలాది మంది కొనుగోలుదారులను నిలువునా ముంచింది. సుమారు 500 మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 270 కోట్లు వసూలు చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ పేరుతో డబ్బు వసూలు చేశారని ఫిర్యాదులో తెలిపారు.న్యాయం చేయాలి. .బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ యజమాని అజయ్‌పై సైబరాబాద్ ఈవో డబ్ల్యూ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీవిత కాల కష్టాన్ని ప్లాట్ల కోసం పెట్టుబడిగా పెట్టామని తమకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించి తమ డబ్బును తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంఈవోల తీరుపై కలెక్టర్ ఆగ్రహం స్కాలర్‌షిప్ దరఖాస్తుల జాప్యంపై 22 మందికి నోటీసులు



**రామగిరి :** ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడంలో జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యంపై నల్గొండ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ( తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి లక్ష్యాన్ని జనవరి 30తో పూర్తి చేయాల్సి ఉండగా జిల్లాలో 22 మంది మండల విద్యాధికారులు పూర్తి చేయకపోవడంపై స్పందించిన కలెక్టర్ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా షోకాజ్ నోటీసులు అందుకున్న ఎంఈవోలు 3,122 మంది విద్యార్థుల దరఖాస్తులను జనవరి 30లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా 2,320 మాత్రమే పూర్తి చేశారు. దీంతో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాల గడువులను పాటించడంలో విఫలమైనందుకు జిల్లా కలెక్టర్ ఈనెల 6న షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ బయటికి పోకుండా ఇచ్చినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రోజుల్లో సంతృప్తికరమైన వివరణలు సమర్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ జనవరి 30వ తేదీ గడువుగా నిర్ణయించారు. అయితే క్షేత్రస్థాయిలో దానిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తుంది.

# ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే



**ఇల్లెందు, ఫిబ్రవరి 8:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ కేసీఆర్ సీఎం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు భారీగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు ఔజర్ లోద్, రాంగోపాల్, అరుణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే నలుగురు అనుచరులు అనేక దౌర్జన్యాలకు, దందాలకు పాల్పడి ప్రజలను భయభంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బీఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఇల్లెందును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మా హయాంలో మంజూరైన పనులు చేసిన అభివృద్ధిని ప్రస్తుతం ఎమ్మెల్యే తాను చేసినట్టుగా చెప్పుకుంటున్నారని.. ఇల్లెందు మున్సిపాలిటీని 350 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌దేనని అన్నారు.మా హయాంలో ఇల్లెందు బస్ డిపో, పట్టణంలో రోడ్ల విస్తీర్ణం, సీసీ రోడ్లు, వంద పడకల ఆస్పత్రి, పట్టణ ప్రగతి కింద పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నిలిచి ఇల్లెందుకు నీటి సమస్యను శాశ్వతంగా తీర్చమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని.. మేము మంజూరు చేసిన పనులనే వారు శంకుస్థాపన చేస్తూ చేసినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

# పాడి గేదెల పేరుతో భారీ మోసం పశువులను ఇంటికే పంపిస్తామంటూ



**కామారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 8 :** కామారెడ్డి జిల్లాలో పాడి గేదెల పేరుతో భారీ సైబర్ మోసంజరిగింది. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన చాకలి రమేశ్ అనే రైతు నుంచి సైబర్ కేటుగాళ్లు రూ.8.84 లక్షలు కాజేశారు..యూట్యూబ్ రీల్స్ ద్వారా మోసం.రైతు రమేశ్ యూట్యూబ్‌లో రీల్స్ చూస్తున్న సమయంలో, తక్కువ ధరకు పాడి గేదెలను హోమ్ డెలివరీ చేస్తామంటూ ఓ పోస్ట్ కనిపించింది. ఆ పోస్ట్‌లో ఉన్న సెల్ నెంబర్‌కు కాల్ చేయగా, అవతలి వ్యక్తులు నమ్మకంగా మాట్లాడి డీల్ ఖరారు చేసినట్లు సమాచారం.లింక్ పంపిన కేటుగాళ్లుపాడి గేదెలను హోమ్ డెలివరీ చేయడం కోసం ఆన్‌లైన్‌లో డబ్బులు పంపాలని సదరు రైతుకు ఓ లింక్‌ను పంపించారు. వారి మాటలు నమ్మిన రైతు రమేశ్.. విడతలవారీగా మొత్తం రూ.8.84 లక్షలు పంపించాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా పాడి గేదెలు హోమ్ డెలివరీ కాకపోవడంతో రైతు రమేశ్ అవతలి వ్యక్తికి ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**శ్రీశైలం, ఫిబ్రవరి 08:** నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ రోజు.. ఆదివారం ఉదయం 9.00 గంటలకు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పి. రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావుతోపాటు అర్చకులు, వేద పండితులు యాగశాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రారంభ పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు భేరీ పూజ, భేరీ తాండవం, సకల దేవతలను ఆహ్వానిస్తూ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తారు. 9వ తేదీ నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం జరగనుంది.ఇక శివదీక్షా భక్తులకు ఆదివారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకు శ్రీమల్లికార్జున స్వామి వారి స్పర్శ దర్శనం కల్పిస్తారు.ప్రతి రోజూ ఉదయం 4 నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించనున్నారు.సాధారణ భక్తులందరూ శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది.శివదీక్షా భక్తులకు జ్యోతిర్ముడులు సమర్పించుకునే సదుపాయాలను కల్పించారు.ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అంటే.. 11 రోజుల పాటు నిర్వహించనున్నారు. మరోవైపు.. ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డితోపాటు ఆలయ కమిటీ సభ్యులు కలిసి.. ఆహ్వానించారు.

# జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు: ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్



**ఏలూరు, ఫిబ్రవరి 8:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించిన వ్యవహారంపై ఏలూరు జిల్లా కైకలూరు ఎమ్మెల్యే(బీజేపీ) కామినేని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. (ఆదివారం) ఏలూరులో మీడియా సమావేశంలో మాట్లాడిన కామినేని, గత ప్రభుత్వ (వైసీపీ) తీరుపై మండిపడ్డారు.కోట్లాదిమంది మనోభావాలు దెబ్బతిన్నాయికల్తీ నెయ్యి వ్యవహారం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని కామినేని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ప్రసాదం విషయంలో ఇంతటి అపచారం జరగడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు.డైవర్షన్ పాలిటిక్స్..లడ్డూ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసీపీ నాయకులు కులాల అంశాన్ని తెరపైకి తెస్తున్నారని కామినేని ఆరోపించారు. 'తప్పు చేశారు కాబట్టే, దాని నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. లడ్డూ ఇష్యూను పక్కదారి పట్టించేందుకే (కమ్మ–కాపు కులాల ప్రస్తావన తెస్తున్నారు' అని ఆయన విమర్శించారు.వైసీపీకి భవిష్యత్తు లేదుగత ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకే పరిమితమైందని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆ పార్టీకి ఆ 11 సీట్లూ రావని కామినేని జోస్యం చెప్పారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలు వైసీపీ వైఖరిని గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

# అంబటి రాంబాబుకు బిగ్ షాక్.. పీటీ వారెంట్ జారీ



**గుంటూరు జిల్లా, ఫిబ్రవరి 8 :** మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు కేసుకు సంబంధించి పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గతేడాది నవంబర్ 12న మెడికల్ కాలేజీల పీపీపీ మోడల్‌ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు తోసుకుని వెళ్లారు. ఈ ఘటనపై అప్పట్లోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. అంబటి రాంబాబు అప్పట్లో పోలీసులు అడ్డుకున్నా.. బారికేడ్లను తోసుకుని ఆందోళనలో పాల్గొన్నారని, ఈ విషయంపై కేసు దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పీటీ వారెంట్ లో ప్రస్తావించారు.కోర్టుకు అంబటి..పోలీసులు ఈనెల (ఫిబ్రవరి) 11వ తేదీ లోపు అంబటి రాంబాబును కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. దీంతో అంబటిని రేపు(సోమవారం) మొబైల్ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం. అంబటి రాంబాబుకు సంబంధించిన కస్టడీ పిటిషన్‌పై రేపు మొబైల్ కోర్టు తీర్పు ప్రకటించనుంది.

# శ్రీకాకుళం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8 :** శ్రీకాకుళం జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నందిగాం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికుల సమాచారంతో శ్రీకాకుళం జిల్లా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదానికి కారణమిదే..జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగివున్న వ్యాన్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. మృతులు దాలయ్య, మోహినమ్మగా గుర్తించారు. వీరంతా ఒడిశా రాష్ట్రానికి చెందిన సున్నాపురం గ్రామస్తులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఐదుగురిని వెంటనే టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.అధిక వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే..జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి పక్కన ఆగి ఉండే వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ ప్రమాదానికి అధిక వేగం, రోడ్డు పక్కన సరైన హెచ్చరికలు లేకుండా వాహనం ఆగివుండటం, డ్రైవర్ నిర్లక్ష్యం వంటి కారణాల వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్, వైవీ సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి: వినోద్ బన్సల్



**తిరుపతి, ఫిబ్రవరి 8:** తిరుమల వేంకటేశ్వర స్వామివారి లడ్డూప్రసాదం విషయంలో జరిగిన ఘోర తప్పిదాన్ని విశ్వ హిందూ పరిషత్ (ఎవ్హా) జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ తీవ్రంగా ఖండించారు. వైస్ జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో రసాయనాల వాడకం అనేది కేవలం ఒక సాధారణ తప్పిదం కాదని ఆగ్రహించారు. ఇది హిందూ సమాజపు విశ్వాసాలు, ఆచారాలు, సంప్రదాయాలపై జరిగిన వ్యవస్థీకృత, దీర్ఘకాల దాడి అని ధ్వజమెత్తారు. హిందూ వ్యతిరేక మనస్తత్వంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారు వినోద్ బన్సల్.లడ్డూని రసాయనాలతో అపవిత్రం చేశారు..వైసీపీ హయాంలో ఘోర నిర్లక్ష్యం వహించినందుకు గాను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ధార్మిక విశ్వాసాలను అవమానించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని హెచ్చరించారు. కోట్లాది మంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను రసాయనాలతో అపవిత్రం చేయడం దారుణమని అన్నారు. జగన్ హయాంలో దేవాలయాల పవిత్రతను కాపాడటంలో పాలకమండలి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హిందూ విశ్వాసాలపై, సంప్రదాయాలపై జరిగిన నిర్లక్ష్యం, వ్యతిరేక చర్యలను ఉపేక్షించకూడదని హెచ్చరించారు. దేవాలయాల పరిరక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు పటిష్ట చర్యలు తీసుకోవాలని వినోద్ బన్సల్ కోరారు.

# ఆలయాల ఆగమ విధానాల్లో జోక్యం చేసుకోవద్దు అధికారులకు మంత్రి ఆనం కీలక ఆదేశాలు




**నెల్లూరు, ఫిబ్రవరి 8 :** శైవక్షేత్రాల్లో మూలస్థానేశ్వరస్వామి ఆలయం చాలా ప్రతిష్ట కలిగిన దేవాలయమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. నూతన పాలక మండలి సమష్టి కృషితో పనిచేయాలని సూచించారు. పదవిని బాధ్యతగా భావించి భక్తులకి సేవలు అందించాలని కోరారు. ఆలయ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయాలని మార్గనిర్దేశం చేశారు. నెల్లూరు జిల్లాలోని మూలపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి హాజరయ్యారు. స్వామిని దర్శించుకొని మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రుల సమక్షంలో చైర్మన్ పుట్టా అజయ్ కుమార్ రెడ్డి, పది మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు.ఆలయాల్లో సామాన్య భక్తులకి పెద్దపీట..ఆలయాల్లో సామాన్య భక్తులకి పెద్దపీట వేయాలన్నది సీఎం చంద్రబాబు నిర్ణయమని చెప్పుకొచ్చారు. ఆలయాల ఆగమ విధానాల్లో దేవదాయ శాఖ అధికారులు జోక్యం చేసుకోవద్దని ఆదేశించారు. ఆగమ పండితుల సూచనలు, సలహాలతో అధికారులు ముందుకెళ్లాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిశానిర్దేశం చేశారు.పాలకమండలి మంచి పేరు తెచ్చుకోవాలి: మంత్రి నారాయణభక్తులకి సేవలు అందించి పాలకమండలి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. ఈనెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మార్గనిర్దేశం చేశారు. 2018లో ఈ ఆలయ కోనేరు అభివృద్ధికి రూ.6.80 కోట్లు కేటాయించామని ప్రస్తావించారు. మంత్రి ఆనం సహకారంతో నెల్లూరు సిటీలోని అన్ని ఆలయాల అభివృద్ధి జరుగుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఏపీలో మళ్లీ ఎలక్షన్ ఫీవర్ స్థానిక సంస్థలకు ఎన్నికలు




**అమరావతి, ఫిబ్రవరి 08:** ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యాలయం నుంచి అసెంబ్లీల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఎన్నికలు అప్పుడేనా.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా 13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

# తిరుపతి లడ్డూ పవిత్రతను దెబ్బతీశారు: పల్లా శ్రీనివాసరావు ధ్వజం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వేంకటేశ్వర స్వామి కల్తీ లడ్డూ విషయంలో మాజీ సీఎం జగన్‌నే బాధ్యుడిని చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక లాభాల కోసమే ఇదంతా చేశారని ధ్వజమెత్తారు. ఏడుకొండల స్వామి లడ్డూని కల్తీ చేసిన దోషులను శిక్షించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు.వైసీపీ నేతలు నానా యాగి చేస్తున్నారు..ఆదివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కెమికల్స్ వాడారని ఆరోపించారు. ఇప్పుడేమో లడ్డూలో కొవ్వు కలవలేదంటూ వైసీపీ నేతలు నానా యాగి చేస్తున్నారని ధ్వజమెత్తారు.. అసలు పాలతో వచ్చిన నెయ్యి కాదని.. పామ్ ఆయిల్ కెమికల్ కలిపి లడ్డూని తయారు చేశారని స్పష్టంగా సిట్ అధికారులు ఇచ్చిన రిపోర్టులు చెబుతున్నాయని ప్రస్తావించారు.వేంకటేశ్వర స్వామి జోలికెళ్లి ఇబ్బందులు పడొద్దు..ఆ కెమికల్స్ ఎక్కడి నుంచి తయారు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. జగన్ హయాంలో తిరుపతి లడ్డూ పవిత్రతను దెబ్బతీశారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహించారు. వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి జోలికెళ్లి ఇబ్బందులు పడొద్దని హితవు పలికారు. ప్రజలకు తెలియాలని వాస్తవాలు చెబుతున్నామని అన్నారు. టీటీడీ లడ్డూలో పామ్ ఆయిల్, కెమికల్ కలిపింది వాస్తవమని చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో ఈ విషయంపై చర్చిస్తామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జగన్‌కు సూటి ప్రశ్నలు వేసిన నాగబాబు



**అమరావతి, ఫిబ్రవరి 08:** కులం అనేది బై బర్త్.. కానీ బై ఛాయిస్ కాదని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె.నాగబాబు స్పష్టం చేశారు. కానీ ఎలా బతకాలో మనం నిర్ణయించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉంటూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలకు పలు ప్రశ్నలు సంధించారు. ఆయన ఏమన్నారంటే.. 'పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు.. చిన్న సంఖ్యలో ఉన్న కులాల వారిని ప్రోత్సహించాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ ప్రకటించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నలభై శాతం కాపులు ఉన్నప్పటికీ.. బీసీ సోదరుడు కొణతాల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు. కాపులు, బీసీలు కలిసి పని చేసి రామకృష్ణను గెలిపించుకున్నారు."విశాఖపట్నం సౌత్‌లో కూడా కుల సమీకరణలు పక్కన పెట్టి బీసీ యాదవ సోదరుడు వంశీ కృష్ణకి సీటు ఇచ్చారు. కులాలను పక్కన పెట్టి.. అందరూ సమానమనే భావనతో పవన్ ముందుకు సాగుతున్నారు. వైసీపీ నాయకులకు ముని శాపం ఉంది.. వారు నిజాలు చెబితే.. తల వెయ్యి ముక్కలయ్యి చస్తారు. నోరు విప్పితే చాలు.. అబద్ధాలు.. బూతులు.. ఇవే వారికి తెలుసు. చిన్న అవకాశం వచ్చినా కులాలను రెచ్చగొట్టి.. కుల రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యమంత్రిని బండ బూతులు తిడితే జైల్లో పెట్టక ముద్దు పెట్టుకుంటారా?. ఇలాంటి వారికి కులాన్ని ఆపాదించి కుల చిచ్చు పెట్టేవారిని కూడా అరెస్టు చేస్తే దరిద్రం వదలిపోతుంది. కాపులు తాగుబోతులు, తిరుగుబోతులు అని పిచ్చిపిచ్చిగా మాట్లాడే అంబటి రాంబాబు లాంటి వాడిని రంగా బొమ్మ పక్కన రాంబాబు బొమ్మ పెట్టిన వైసీపీ నేతలను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా..? 2024 ఎన్నికలలో గ్రేటర్ రాయలసీమ ప్రాంతాలలో కాపు, బలిజలు 20 శాతం వరకు ఉన్నా ఒక్క ఎంపీ సీటు ఇవ్వలేదు. 74 అసెంబ్లీ సీట్లలో ఒకే ఒక్క సీటు మాత్రమే కాపులకు ఇచ్చారు."మరి పేర్ని నానీ, అంబటి రాంబాబు వంటి వారు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ప్రశ్నించారా?. రాజంపేట బలిజలు ప్రాతినిధ్యం వహిస్తున్న సీటు.. సాయి ప్రతాప్ అక్కడ నుంచే కేంద్రమంత్రి అయ్యారు. జగన్ ఆ తర్వాత మిథున్ రెడ్డికి ఈ సీటు ఇస్తే.. టైగర్ అంబటి, లయన్ పేర్ని నానీ ఎక్కడ నిద్రపోయారు?. మీకు అంత ధైర్యం ఉంటే.. అసలు మీరు ఆ పార్టీలో ఎందుకుంటారు. పిఠాపురంలో మిథున్ రెడ్డిని పెట్టి పవన్ కళ్యాణ్‌ను ఓడించేందుకు తెగ పాకులాడారు. ఇప్పుడు మిథున్ రెడ్డిని కాకుండా మీతో ఎందుకు మాట్లాడిస్తున్నారు.. మీకు ఆలోచించే బుర్ర ఉందా? అసలు వంగవీటి రంగా ఫొటో పక్కన అంబటి ఫొటో పెట్టమని చెప్పిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయండి. మీ 11 సీట్లలో ఆరు సీట్లు పోయే ఐడియా ఇది. రంగా గారిపై అభిమానం ఉంటే.. వారి అబ్బాయి రాధాకు సీటు ఇవ్వకుండా బయటకు ఎలా పంపారు."రంగాని తిట్టిన గౌతంరెడ్డికి సీటు ఇవ్వడమే కాకుండా.. ఫైబర్ నెట్ ఛైర్మన్‌ను చేసింది జగన్ కాదా? కాపులు అని చెప్పుకుంటూ... జగన్‌ను సపోర్టు చేసేవారిని ఒక్కటే పెట్టుకున్నప్పుడు ఈ సో కాల్డ్ కాపులు ఏమయ్యారు?. ఏం జగనన్నా .. మాకు సీకే నాయుడు, కోడి రామ్మూర్తినాయుడు వంటి కాపు లీడర్లు లేరా.. వారి పేర్లు ఎందుకు పెట్టలేదని ఎప్పుడైనా అడిగారా? కాపులను మోసం చేసిన జగన్‌ను ముందు ప్రశ్నించి.. ఆ తర్వాత పవన్‌ను అడగండి. ఇది జెన్‌జీ జనరేషన్.. కుర్రాళ్లు యమ స్పీడుగా ఉన్నారు. మీరు ఇంకా రాంబాబు రాంబాబు అంటూ రాజనాల నాటి రాజకీయమే చేస్తామంటే.. ఈ

# సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా




**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్? సంఘ్? (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్? గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. =ూా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు-నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు."నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్కు తెలియజేశాను. కానీ సంస్థ నన్ను పనిని కొనసాగించమని కోరింది. సంఘ్? ఎప్పుడు పదవి నుంచి వైదొలగమని అడిగితే అప్పుడు నేను వైదొలుగుతాను. కానీ పని నుంచి విరమణ మాత్రం ఎప్పటికీ ఉండదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్‌సంఘ్‌చాలక్‌ను నియమిస్తారు సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా˘ని చేయాలని అంటారు."--మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్హక్కుల కోసం అక్కడి హిందువులు పోరాడితే మద్దతు ఇస్తాం: ఆర్ఎస్ఎస్బంగ్లాదేశ్‌లో హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో దాదాపు కోటిన్నర మంది హిందువులు ఉన్నారని, వారంతా అక్కడే ఉండి పోరాటం చేయాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి సాయం చేస్తారని అన్నారు.దేశ జనాభాలో మార్పులపై గత ప్రభుత్వాలు అంతగా పనిచేయాలేదు: ఆర్ఎస్ఎస్గత ప్రభుత్వాలు దేశ జనాభాలో వచ్చిన మార్పులపై ఆశించినంతగా పనిచేయలేదని విమర్శించారు. జననాల రేటు, అక్రమ వలసలు ఆ మార్పు వెనుక ప్రధాన కారణమని =ూా చీఫ్ అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని కితాబునిచ్చారు."చొరబాట్ల విషయంలో ప్రభుత్వం చాలా చేయాలి. గుర్తించి, వెనక్కి పంపటం చేయాలి. ఇంతవరకు చేసేవారు కాదు. ఇప్పుడు మొదలైంది. క్రమంగా పెరుగుతుంది. జనగణన, ఎస్ఐఆర్‌లో దొరికిపోతారు. భారత పౌరులు కానీవారిని ఆ ప్రక్రియలో తొలగిస్తారు. కానీ చొరబాటుదారులను మనం గుర్తించవచ్చు. వారి భాషను చూసి గుర్తించవచ్చు. అతడు విదేశీయుడిని మాకు అనిపిస్తోంది, దర్యాప్తు చేయాలని పోలీసులకు చెప్పండి. విదేశీయులకు ఉద్యోగాలివ్వం. ముస్లిం అయినా మనదేశం వారికే ఇస్తాం."మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశం నష్టపోకుండా చూడాలన్న =ూా చీఫ్=ూాలో కుల వివక్షకు తావు లేదని, ఏ కులం వారైనా =ూా చీఫ్ కావచ్చన్నారు మోహన్ భాగవత్?. విభేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరినీ పరిగణలోకి తీసుకొని ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలన్నారు. అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశం నష్టపోకుండా చూడాలని =ూా చీఫ్ సూచించారు.వీరసావర్కర్‌కు భారతరత్న ఇస్తే అవార్డ్ ప్రతిష్ట పెరుగుతుంది : ఆర్ఎస్ఎస్వీర సావర్కర్‌కు భారతరత్న ఇస్తే అవార్డ్ ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. సిద్ధాంతపరమైన విధానాలకు కట్టుబడి ఉండటంతోపాటు వాలంటీర్ల కృషి వల్ల సంఘ్‌కు మంచి రోజులు వచ్చాయని మోహన్ భాగవత్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రచారం చేయడం సంఘ్ పని కాదని, సంస్కారాలను పెంపొందించడమేనని చెప్పుకొచ్చారు.

## అది మాకు చిన్న సంఖ్య- అమెరికా నుంచి రూ.45లక్షల కోట్ల సరుకులను కొనడం సమస్యే కాదు : గోయల్



రానున్న ఐదేళ్లలో అమెరికా నుంచి రూ.45.29 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను కొనడం అనేది భారత్‌కు సమస్యే కాదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. వాస్తవానికి అది చాలా చిన్న సంఖ్య అని, అమెరికాకు రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు) గిరాకీని అందించే సామర్థ్యం వికసిస్తున్న భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏటా వివిధ ప్రపంచ దేశాల నుంచి రూ.27.17 లక్షల కోట్లు (300 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని పీయుష్ గోయల్ చెప్పారు.భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్తున్న ఈ ఆర్డర్ల విలువ రానున్న ఐదేళ్లలో రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు)కు పెరుగుతుందని తాను అమెరికా వాణిజ్య శాఖ మంత్రి, అధికార వర్గాలకు వివరించానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా వస్తు,ఉత్పత్తులు సరైన ధరలకు లభిస్తే, ఈ ఆర్డర్లన్నీ వాటి వైపుగా మళ్లుతాయని చెప్పానన్నారు. తాజాగా ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్ - అమెరికా ట్రేడ్ డీల్ చర్చలతో ముడిపడిన కీలక వివరాలను పీయుష్ గోయల్ వెల్లడించారు.

# 13సార్లు భారత్‌కు పాక్ ఏజెంట్- కాంగ్రెస్ ఎంపీ, ఆయన భార్యతో సన్నిహిత సంబంధాలు



**అసోం:** కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్‌ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్‌తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్‌కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు. ఆదివారం గువాహటిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొయ్, ఆయన సతీమణి, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2011లో అమెరికా నుంచి పాకిస్థాన్‌కు వెళ్లింది. అక్కడ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఆ తర్వాత భారత్‌కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. ఎలిజబెత్ భారత్?లోని ఒక సంస్థలో పనిచేస్తూ దేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పాకిస్థాన్?కు చేరవేశారు. ఆమె భారత్‌లోని రెండు సంస్థల్లో పనిచేస్తున్న సమయంలో తొమ్మిది సార్లు పాక్?కు వెళ్లిందని అన్నారు' అని హిమంత బిశ్వ శర్మ తెలిపారు.ఆ చిత్రం ఫొటోషాప్ అనుకున్నా : బిశ్వ శర్మఅలీ తౌఖీర్ షేక్ 2010 నుంచి 2013 మధ్య కనీసం 13 సార్లు భారత్‌ను సందర్శించారని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ప్రధాని మోదీ అధికారం చేపట్టాక అలీ తౌకీర్ షేక్ భారత్‌కు రావటం మానేసినట్లు తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన ఉన్నతస్థాయి బృందాలతో కలిసి అలీ తౌఖీర్ షేక్, భారత పర్యటనకు వచ్చేవాడని చెప్పారు.'నేను సింగపూర్‌లో ఉన్నప్పుడు ఎంపీ గౌరవ్ గొగోయ్, కొంతమంది యువకులను పాకిస్థాన్ దౌత్య కార్యాలయానికి తీసుకెళ్తున్న ఫొటో వైరల్ అయింది. అప్పట్లో అబ్దుల్ బసిత్ భారత్‌లో పాకిస్థాన్ హై కమిషనర్‌గా ఉన్నారు. ఒక విధంగా గొగోయ్ పాకిస్థాన్‌ను చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించారు. ఈ విధంగా మరే కాంగ్రెస్ నేత కూడా పాకిస్థాన్?కు ప్రతినిధి బృందంతో వెళ్లినట్టు నాకు తెలియదు. మొదట ఈ చిత్రాన్ని ఫొటోషాప్ అనుకున్నా. కానీ కాంగ్రెస్ నేతలు దాన్ని సమర్థించడంతో నిజమని అర్థమైంది. అందుకే పూర్తి దర్యాప్తును ప్రారంభించాం' అని అసోం సీఎం అన్నారు.గౌరవ్ రహస్యంగా పాకిస్థాన్?కు : బిశ్వ శర్మగౌరవ్ గొగోయ్ తన వివాహానికి ముందు 2013లో రహస్యంగా పాకిస్థాన్ వెళ్లారని హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ఆ సమయంలో ఆయన అసోం సీఎం నివాసంలో ఉండేవారని అన్నారు. లాహోర్‌కు మాత్రమే వెళ్లేందుకు వీసా జారీ అయినప్పటికీ ఇస్లామాబాద్, కరాచీ సందర్శిం చినట్లు తెలిపారు. ఈ పర్యటన గురించి అసోం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. తాను బస చేసిన 10 రోజుల పాటు డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉన్నారని ఆరోపిం చారు. అక్కడ ఆయనకు ఏదో రకమైన శిక్షణ ఇచ్చారని అనుమానిస్తున్నామని అన్నారు. ఆ పర్యటన తర్వాత ఆయన పార్లమెంటులో రక్షణ పరికరాలు, అణు విద్యుత్ ప్లాంట్లపై ప్రశ్నలు అడిగినట్లు పేర్కొన్నారు.

## కూలిన ప్రైవేట్ విమానం కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు



**బెంగళూరు:** ప్రైవేట్ శిక్షణ విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అది కూలిపోయింది. ఆ విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. (జూతీఅజుఖ్వ ఖఅతీఎతీఖట్ ఎతీఖంష్టవం) కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ఒక ప్రైవేట్ శిక్షణా విమానం కలబురగి నుండి బెళగావికి వెళ్తున్నది.కాగా, ఆకాశంలో ఎగురుతుండగా ఆ ట్రైనీ విమానం ఇంజిన్‌లో సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళూరు గ్రామంలోని పొలంలో అది కూలిపోయింది. ఆ విమానంలో ఉన్న కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాబలేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో ఆ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంపై వివరాలు సేకరించారు. ఏవియేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎప్‌స్టీన్‌ను ఆయన ఎప్పుడూ కలవలేదు.. దలైలామా కార్యాలయం ఖండన



**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా (ఋశ్రీఖఱ ూఖఝ)కు సంబంధాలు ఉన్నాయంటూ మీడియాలో వస్తున్న వార్తలు, సోషల్ మిడియా పోస్టులను ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా ఎప్పుడూ కలవలేదని, ఆయన తరఫున మరెవరూ కూడా ఎప్‌స్టీన్‌తో సమావేశమయ్యేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది.'ఎప్‌స్టీన్ ఫైల్స్'లోని వివరాలు బహిర్గతం కావడం అమెరికాలో సంచలనమవుతోంది. పిల్లల లైంగిక వేధింపుల నిందితుడు, సీరియల్ రేపిస్ట్ ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయంటూ వివిధ దేశాల్లోని పలువురు సెలబ్రెటీలు, రాజకీయ నేతలు, ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు బహిర్గతమవుతున్నాయి. ఈ క్రమంలో దలైలామా పేరు కూడా ప్రస్తావనకు రావడంతో ఆయన కార్యాలయం వెంటనే ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా కలవడం కానీ, మరొకరిని కలుసుకునేందుకు అనుమ తించడం కానీ ఎప్పుడూ జరగలేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది.అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఇటీవల జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు చెందిన 30 లక్షలకు పైగా ఫైళ్లు విడుదల చేసింది. అందులో 2,000కు పైగా వీడియోలు, సుమారు లక్షా ఎనభై వేల ఫోటోలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి పలువురి పేర్లు కూడా ఉన్నాయి. పేరు ఉన్నంత మాత్రాన తప్పు చేసినట్టు కాదని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ పేర్లలో దలాలైమా పేరు కూడా ఉండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.ఎవరీ ఎప్‌స్టీన్జెఫ్రీ ఎప్‌స్టీన్ అమెరికాకు చెందిన ఫైనాన్షియర్. లైంగిక నేరాల దోషి. పెట్టుబడులు, ఫైనాన్షియల్ మేనేజిమెంట్ ద్వారా భారీగా సంపద కూడబెట్టాడు. హై-ప్రొఫైల్ క్లయింట్‌లకు పనిచేసేవాడు. బాలికలు, యువతులపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా కేసుల్లో దోషిగా తేలడంతో 2008లో ఫ్లోరిడాలో తొలిసారి ఆయన జైలుకు వెళ్లాడు. 2019లో ఫెడరల్ దర్యాప్తులో తిరిగి అరెస్టయ్యాడు. అయితే విచారణలో ఉండగానే జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించాడు.

## బంగ్లాదేశ్‌లో దారుణం కస్టడీలో హిందూ నాయకుడి మృతి



**బంగ్లాదేశ్ :**బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు రక్షణ లేకుండాపోతోంది. అక్కడ నివసించే మైనార్టీ వర్గం హిందువులు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అనేక మంది హిందువులు హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో అక్కడి దారుణ పరిస్థితులకు సంబంధించి మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. అవామీ లీగ్‌కు చెందిన మాజీ నాయకుడు కస్టడీలో మరణించాడు. విద్యావేత్త, పార్లమెంటేరియన్, మాజీ మంత్రి అయిన రమేషన్ చంద్రసేన్ (86) గత 18 నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఇదే సమయంలో తన ఆరోగ్యం బాగాలేదని, బలహీనంగా మారుతున్నానని బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కానీ, కోర్టులు మాత్రం చంద్రసేన్‌కు బెయిల్ ఇవ్వలేదు.చంద్రసేన్ దాదాపు 18 నెలలుగా జైల్లో ఉన్నప్పటికీ.. అక్కడి ప్రజలకు ఆయనపై అభిమానం తగ్గలేదు. ఆయనకు మద్దతుగా పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రసేనం, రాజకీయాల్లో కొన్ని దశాబ్దాలుగా సేవలు అందించారు. 18 నెలల కిందట ఓ అల్లరిమూక ఆయనపై దాడి చేసింది. ఆ సమయంలో పోలీసులు దాడి చేసిన వారిని కాకుండా చంద్రసేన్‌నే అదుపులోకి తీసుకున్నారని కుటుంబసభ్యులు తెలిపారు. అరెస్ట్‌కు గల కారణాలూ సరిగ్గా వెల్లడించలేదని పేర్కొన్నారు. ఇక నాటి నుంచి ఆయన జైల్లోనే ఉన్నారు. ఒక కేసు తర్వాత మరో కేసును చంద్రసేన్‌పై బనాయిస్తూనే వచ్చారని కుటుంబసభ్యులు ఆరోపించారు.ఏ కేసులో అయినా బెయిల్‌పై బయటకు వస్తారనుకుంటే వెంటనే మరో కేసును మోపుతున్నారన్నారంటూ ఆవేదన చెందారు. ఇటీవల సేన్ ఆరోగ్య స్థితి బాగా క్షీణించడంతో చికిత్స తప్పని సరైంది.

# జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను విమర్శించిన బీజేపీ ఎమ్మెల్యే



**శ్రీనగర్:** కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించిన ఆమె బడ్జెట్‌లోని లోటుపాట్లను ఎత్తిచూపారు. సీఎం ఒమర్ అబ్దుల్లాకు చెందిన అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎమ్మెల్యేలతో సహా ఇతర పార్టీల సభ్యులు ఆమెను ప్రశంసించారు. ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శుక్రవారం జమ్మొకశ్మీర్ అసెంబ్లీలో రూ. 1.13 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.కాగా, గతంలో ఎన్సీ సీనియర్ నేత అయిన దేవేందర్ సింగ్ రాణా, సీఎం ఒమర్ అబ్దుల్లాకుఅత్యంత సన్నిహితుడు. 2024 అక్టోబర్‌లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్సీకి ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగ్రోటా నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా దేవేందర్ సింగ్ రాణా గెలిచారు. అయితే కొన్ని నెలలకే ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె దేవయాని రాణా బీజేపీ తరుపున పోటీ చేసింది. ఎన్సీ పెద్దగా పోటీ ఇవ్వకపోవడంతో ఆమె గెలిచింది.మరోవైపు శనివారం జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. దీంతో అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తొలిసారి మాట్లాడారు. ఆమె తొలి ప్రసంగాన్ని ప్రోత్సహించాలని స్పీకర్ అబ్దుల్ రహీమ్ రథర్ సభ్యులను కోరారు. ఈ నేపథ్యంలో దేవయాని రాణా సుమారు 12 నిమిషాల ప్రసంగాన్ని సభ నిశ్శబ్దంగా ఆలకించింది.కాగా, కీలక రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం తగ్గించడంపై దేవయాని తీవ్రంగా విమర్శించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యల కోసం కేటాయింపులను సగానికిపైగా తగ్గించడాన్ని తప్పుపట్టారు. విద్యా బడ్జెట్‌ను తగ్గిస్తే స్కూల్స్ మూసివేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడు ఒక పేద బిడ్డ ఎలా అభివృద్ధి చెందుతాడని ఆమె ప్రశ్నించారు. సంక్షేమ పథకాలపై ప్రభుత్వ విధానపర లోపాలను ఎత్తిచూపారు.అయితే బీజేపీ యువ ఎమ్మెల్యే దేవయాని రాణా బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు చేసినప్పటికీ, ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించినప్పటికీ అధికార ఎన్సీతో సహా ఇతర పార్టీల సభ్యులంతా ఆమెను ప్రశంసించారు. బల్లలు చరిచి దేవయాని తొలి ప్రసంగాన్ని అభినందించారు.

## స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు పరుగులు తీసిన జనం



**రాజస్థాన్** రాజస్థాన్దే శంలో ప్రతిరోజూ లక్షల మంది రైళ్లలో ప్రయాణిస్తుంటారు. రైల్వేలు తక్కువ ఖర్చు, సురక్షితమైన రవాణా వ్యవస్థ. అందుకే సామాన్యుల నుంచి సంపన్నుల వరకు రైల్వే ప్రయాణం చేయడానికి ఇష్టపడతారు. కానీ, గత కొంత కాలంగా వరుస రైలు ప్రమాదాలు(ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంటలు అంటుకున్నాయి.ఆదివారం ఉదయం రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలోని జేతా-చందన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఢిల్లీ నుంచి వస్తున్న స్వర్ణగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు దట్టమైన పొగను గమనించి కేకలు వేయడంతో లోకో పైలట్( అప్రమత్తమై రైలును వెంటనే నిలిపివేశారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రైలు ఆగగానే ప్రయాణికులు భయంతో బయటకు పరుగులు తీశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మొటిమలు, మచ్చలతో విసిగిపోయారా ఈ నీటిని 20 రోజులు తాగితే చాలు.స్కిన్




వేప ఆకు నీరు: నేటి బిజీ జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం,పెరుగుతున్న కాలుష్యం మన చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. మొటిమలు,మచ్చలు, జిడ్డుగల చర్మం వంటి సమస్యలు ముఖ్యంగా యువతలో సర్వసాధారణంగా మారుతున్నాయి. ఖరీదైన సౌందర్య ఉత్పత్తులకు కొరత లేనప్పటికీ, వాటి రసాయన సమ్మేళనాలు, దుష్ప్రభావాలు తరచుగా ఆందోళన కలిగిస్తాయి. అందుకే ప్రజలు మరోసారి స్థానిక, సహజ నివారణల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సాంప్రదాయ నివారణలలో వేప ఆకు నీరు అతి ముఖ్యమైనది. దాని అద్భుతమైన ఔషధ గుణాల కారణంగా విస్తృతంగా వినియోగిస్తున్నారు.

వేప ఆకుల నీటిని తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో 8 నుండి 10 తాజా వేప ఆకులను వేసి మరిగించండి. నీరు కొద్దిగా చల్లబడిన తర్వాత, దానిని వడకట్టి ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. చాలా మంది ఇప్పుడు దీనిని తమ డైలీ రోటిన్‌లో భాగంగా చేసుకుంటున్నారు. ఈ సహజ నివారణను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల కొన్ని రోజుల్లోనే చర్మం మెరుపు, ముఖంలో ప్రకాశవతమైన కాంతి కనిపిస్తుంది.

ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.
పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే
నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. వేప నీటిని అధికంగా తీసుకోవడం వల్ల ప్రయోజనం కంటే హానికరం కావచ్చు. ముఖ్యంగా శరీరం చల్లగా ఉన్నవారు, వేప నీటిని పరిమిత పరిమాణంలో, జాగ్రత్తగా తీసుకోవాలి. అంతేకాకుండా, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. తద
ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.
పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే
నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంద్వారా ఎటువంటి ఆరోగ్య ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. అయితే, 20 నుండి 25 రోజులకు మించి వేప ఆకు నీటిని ఎక్కువ రోజుల పాటు తీసుకోకూడదని చెబుతున్నారు.అంతేకాదు..వేప ఆకులను నీటిలో మరిగించి స్నానం చేయడం వల్ల చర్మం పొడిబారడం తగ్గుతుంది. సబ్బు, బాడీ వాష్
ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.
పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే
నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. మొటిమల సమస్యను దూరంగా ఉంచుతుంది. తలలో చుండ్రు సమస్య ఉండదు. తామర, ఇతర చర్మ వ్యాధులు రావు. చర్మంలో మెరుపును పెంచుతుంది.(గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు లేదా పాటించే ముందు వైద్యులను సంప్రదించండి)

# తమలపాకుతో పూజ చేస్తే శని దోషాలు మటుమాయం- ఆ పొరపాట్లు మాత్రం చేయవద్దు!



మనింట్లో ఏ శుభకార్యం జరిగినా, పూజలైనా, వ్రతలైనా, నోములైనా తమలపాకులు తప్పనిసరిగా ఉండాల్సిందే! అలాగే దేవాలయంలో అర్చనలు, అభిషేకాలు జరిపించుకునే సమయంలో కూడా ఇతర పూజాద్రవ్యాలతో పాటు తమలపాకులు కూడా ఉండి తీరాల్సిందే! ఇక ఆంజనేయ స్వామికి తమలపాకులతో చేసే పూజ అంటే చాలా ప్రీతికరం. ఇలా ఆధ్యాత్మికంగా అన్ని విశేష సమయాల్లో తమలపాకులు కీలక పాత్ర పోషిస్తాయి. అసలు సృష్టిలో ఎన్నో ఇతర చెట్లు, ఆకులు ఉండగా తమలపాకులు మాత్రమే పూజనీయం స్థానం ఎందుకు దక్కింది? నాగవల్లి దళాలుగా పిలుచుకునే తమలపాకుల విశిష్టతను ఈ కథనంలో తెలుసుకుందాం.

తమలపాకులదే అగ్రస్థానం!

హిందూ సంప్రదాయం ప్రకారం పూజ, పెళ్లి, ఇతర శుభకార్యాల్లో తమలపాకులు తప్పనిసరిగా ఉంటాయి. ఇక తాంబూలంలో తమలపాకులదే అగ్రస్థానం. శుభకార్యం, పుణ్యకార్యం ఏదైనా తమలపాకులు ఉంటేనే పరిపూర్ణం అవుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. అలాగే తమలపాకులతో కొన్ని దివ్యశక్తులు సుస్థిరత చేకూరుస్తాయని పెద్దలు అంటారు. అసలు తమలపాకులకు ఇంతటి విశిష్ట స్థానం ఎందుకు వచ్చిందో చూద్దాం.

తమలపాకుల కథ తెలుసుకుందామా!

తమలపాకు అసలు పేరు నాగవల్లి దళం. దీనినే దేవతాదళం అని కూడా అంటారు. తమలపాకులలో సకల దేవతలు కొలువై ఉంటారని పురాణ వచనం. అందుకే వీటిని పవిత్రమైనవిగా భావించి శుభకార్యాల్లో వినియోగించడం జరుగుతోంది. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి పూజలు, శుభకార్యాలు చేసినా ఒక్క తమలపాకు లేకపోతే ఆ శుభకార్యం అసంపూర్ణం అవుతుంది.సకల దేవతల నివాసం
తమలపాకులో సకల దేవతలు కొలువై ఉంటారు. తమలపాకు తొడిమలో లక్ష్మీదేవి కొలువై ఉంటుంది. తమలపాకు మధ్యభాగంలో పరమేశ్వరుని అర్ధాంగి పార్వతి ఉంటుంది. ఇక తమలపాకు కొన భాగంలో చదువుల తల్లి సరస్వతీ దేవి కొలువై ఉంటుంది. అంతేకాదు తమలపాకులో ఇంద్రుడు, మన్మధుడు, బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు కూడా కొలువై ఉంటారు. అందుకే కొత్తగా పెళ్ళైన నూతన వధూవరులచే తాంబూలం తినిపిస్తే అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుందని అంటారు.దైవిక శక్తికి చిహ్నంతమలపాకులను శ్రేయోదాయకంగా, దైవిక శక్తికి చిహ్నంగా భావిస్తారు. అందుకే నోములు వ్రతాల్లో ముత్తైదువులకు తాంబూలం ఇవ్వడం, భోజనం తర్వాత తాంబూలం సేవించడం అనాదిగా వస్తున్న ఆచారం.హనుమకు తమలపాకులతో ఆకు పూజ ఎందుకు చేస్తారు?
రావణుని చెరలో ఉన్న సీతమ్మ జాడను కనుగొని, శ్రీరాముని సందేశాన్ని సీతాదేవికి అంజనేయుడు అందించినప్పుడు, ఆమె సంతోషించి తమలపాకుల దండతో హనుమను ఆశీర్వదించింది. ఆనాటి నుండి తమలపాకులు ఆంజనేయుడికి అత్యంత ప్రీతికరమైనవిగా మారాయని రామాయణంలోని సుందరకాండలో వివరించి ఉంది.
శని దోష నివారణహనుమను తమలపాకులతో పూజిస్తే శని దోషాలు తొలగుతాయని విశ్వాసం. అంతేకాదు తమలపాకులు విజయానికి చిహ్నం. హనుమంతునికి తమలపాకుల దండ సమర్పిస్తే ప్రారంభించిన పనుల్లో విజయం సిద్ధిస్తుందని విశ్వాసం.
ఆచారమే కాదు ఔషధం కూడా!తమలపాకును ఆయుర్వేదంలో ఔషధంగా కూడా వినియోగిస్తారు. తమలపాకులో ఉన్న అనేక రకాల ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద గ్రంథాలలో వివరించి ఉంది.
ఈ పొరపాట్లు చేయవద్దుపూజలో తమలపాకులు వినియోగించే టప్పుడు తెలిసి తెలియక కొన్ని పొరపాట్లు చేయకూడదని శాస్త్రం చెబుతోంది. అవేమిటంటే, పండిపోయిన ఎండిపోయిన తమలపాకులను పూజల్లో, శుభకార్యాల్లో వినియోగించకూడదు. ముత్తైదువులకు తాంబూలంగా ఇచ్చే తమలపాకులో చిరిగినవి, ఎండినవి, తొడిమ లేనివి ఉండకూడదు. పూజలో తమలపాకులు సమర్పించడం దైవిక శక్తుల పట్ల భక్తిని తెలిపే ఏకైక మార్గం. తమలపాకులు ఆధ్యాత్మిక చింతనకే కాదు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి కాబట్టే వీటికి అంతటి విశిష్టత.శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఫ్రెండ్స్ మాటే శాసనం - ఈజీగా ఇన్‌ఫ్లుయెన్స్ అవుతున్న “జెన్ జీ



ప్రతీ మనిషి జీవితంలో ఫ్రెండ్స్? పాత్ర చాలా కీలకం. బాధ, సంతోషంతోపాటు ఇంట్లో వాళ్లకు చెప్పుకోలేని విషయాలన్నీ మిత్రులతోనే షేర్? చేసుకుంటాం. ఏదైనా పని చేయాలంటే వారి సలహా తీసుకుంటాం. అయితే, ఈ విషయంలో పాత తరాలు ఒక పరిధి వరకే ఉండేవి. కానీ, నేటితరం హద్దులు చెరిపేసింది. పూర్తిగా ఫ్రెండ్స్? వల్ల ప్రభావితమైపోతున్నారు. చిన్న చిన్న అంశాలు మొదలు.. జీవితాన్ని నిర్ణయించే విషయాల దాకా అన్నింటా ఫ్రెండ్స్? నిర్ణయాలే అమలవుతున్నాయి! తప్పు, రైటు అనేదాంతో సంబంధం లేకుండా దోస్తుల మాటే శాసనం అన్నట్టుగా ఫాలో అవుతున్నారు. వారు చెప్పిందే చేస్తూ పోతున్నారు. దీన్నే “ఫ్రెండ్?ఫ్లుయెన్సింగ్”? అంటున్నారు. దీని వల్ల మంచితోపాటు, ఇబ్బందులు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జెన్? జీలు తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ ఫ్రెండ్స్ ప్రభావం ఎక్కువగా ఉంటోందంటున్నారు నిపుణులు. ఒకరిని ప్రేమించాలంటే ఫ్రెండ్స్? సమ్మతి కూడా ఉండాలని భావించే వారి సంఖ్య పెరుగుతోంది. కెరియర్?ను ఎంచుకునే విషయంలోనూ మిత్రుల మాట జవదాటని వారుంటున్నారు. ఫ్యామిలి మెంబర్స్? ఇచ్చే సలహాలను ఖాతరు చేయడం లేదు. ఫ్రెండ్స్? చెబితే మాత్రం మరో ప్రశ్న వేయకుండా గుడ్డిగా ఫాలో అయిపోతున్నారని చెబుతున్నారు.

భాగస్వామికి ఆ భరోసె - ఇస్తే చాలంటున్న నిపుణులు!

నమ్మేది అందుకే : ఒకరి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, మనసులోని బాధలు, తప్పొప్పులు అన్నీ, పేరెంట్స్, బంధువుల కంటే ఫ్రెండ్స్?కే ఎక్కువగా తెలుస్తాయి. ఒకే వయసులో ఉంటారు కాబట్టి.. వారంతా సాధారణంగా ఒకే తరహా ఆలోచనలు, అభిరుచులు, అవసరాలు కలిగి ఉంటారు. అందుకే, వారు చెప్పే మాటలపై నమ్మకం ఉంచుతారని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఫ్రెండ్స్ చెప్పే మాటల్ని జెన్ జీ బలంగా నమ్ముతోందని అంటున్నారు.

సోషల్‌మీడియా తోడై : ఫ్రెండ్స్ నేరుగా చెప్పే మాటలే కాదు, వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులూ ప్రభావితం చేస్తున్నాయి. ఓ స్నేహితుడు ఒక సందర్శక ప్రాంతానికి వెళ్లి బాగుందంటూ.. సోషల్?మీడియాలో పోస్టు పెడితే చాలు, మిగతా వాళ్లూ అక్కడికి వెళ్లడానికి బయలుదేరుతున్నారు. ఒక వెబ్‌సిరీస్ లేదా సినిమా బాగుందని వాట్సప్ స్టేటస్ పెట్టడం ఆలస్యం.. దాన్నీ చూసేస్తున్నారు. ఏ రెస్టరంట్‌లో తినాలి, ఏ ఫుడ్ బాగుంటుంది ఇలా ప్రతి చిన్న విషయానికీ ఫ్రెండ్స్?పై ఆధారపడుతున్నారు.

ప్రతికూల ప్రభావం లేకపోలేదు : ఫ్రెండ్స్ అభిప్రాయాలను గౌరవించడంలో తప్పు లేదు. అయితే, ఇందులో ప్రతికూల ప్రభావాలు కూడా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతిదానికీ మిత్రులపైనే ఆధారపడితే, సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోతారని చెబుతున్నారు. కేవలం ఫ్రెండ్స్ చెప్పారని చేసుకుంటూ వెళ్తే, ఒక్కోసారి ఇష్టం లేని పనులు కూడా చేయాల్సి రావొచ్చని అంటున్నారు. వాళ్లకు ఎదురైన అనుభవాలు మీకూ ఎదురవుతాయని భయపడే అవకాశాలు పెరుగుతాయంటున్నారు. అందుకే, పూర్తిగా ఒకరిపై ఆధారపడడం మంచిది కాదని చెబుతున్నారు. ప్రతి విషయానికీ స్నేహితుల అభిప్రాయాలు తీసుకోవడం, వారిపై ఆధారపడటం అలవాటైతే, సొంత ఇష్టాయిష్టాలు, వ్యక్తిత్వం కోల్పోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.ఎంచుకునే విషయంలోనూ మిత్రుల మాట జవదాటని వారుంటున్నారు. ఫ్యామిలి మెంబర్స్? ఇచ్చే సలహాలను ఖాతరు చేయడం లేదు. ఫ్రెండ్స్? చెబితే మాత్రం మరో ప్రశ్న వేయకుండా గుడ్డిగా ఫాలో అయిపోతున్నారని చెబుతున్నారు.
భాగస్వామికి ఆ భరోసె - ఇస్తే చాలంటున్న నిపుణులు!
నమ్మేది అందుకే : ఒకరి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, మనసులోని బాధలు, తప్పొప్పులు అన్నీ, పేరెంట్స్, బంధువుల కంటే ఫ్రెండ్స్?కే ఎక్కువగా తెలుస్తాయి. ఒకే వయసులో ఉంటారు కాబట్టి.. వారంతా సాధారణంగా ఒకే తరహా ఆలోచనలు, అభిరుచులు, అవసరాలు కలిగి ఉంటారు. అందుకే, వారు చెప్పే మాటలపై నమ్మకం ఉంచుతారని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఫ్రెండ్స్ చెప్పే మాటల్ని జెన్ జీ బలంగా నమ్ముతోందని అంటున్నారు.
సోషల్‌మీడియా తోడై : ఫ్రెండ్స్ నేరుగా చెప్పే మాటలే కాదు, వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులూ ప్రభావితం చేస్తున్నాయి. ఓ స్నేహితుడు ఒక సందర్శక ప్రాంతానికి వెళ్లి బాగుందంటూ.. సోషల్?మీడియాలో పోస్టు పెడితే చాలు, మిగతా వాళ్లూ అక్కడికి ఫ్రెండ్స్ సలహాలు, సూచనలు, మద్దతు ప్రతి ఒక్కరికీ అవసరమే. అయితే, గుడ్డిగా ఫాలో కావొద్దని చెబుతున్నారు. ఫ్రెండ్స్?తోపాటు ఫ్యామిలీ మెంబర్స్? సలహాలు, సూచనలు కూడా విని, ఫైనల్?గా డెసిషన్? మాత్రం మీరే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫ్రెండ్స్ చెప్పే విషయాల్లో ఎంత వరకు నిజముంది? మనం పాటిస్తే మంచిదేనా? నష్టపోయే అవకాశం ఎంత? లాభం ఎంత? అంటూ తర్కబద్ధంగా ఆలోచించి సొంత నిర్ణయాలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# మేకప్ కిట్ నీట్‌గా ఉండాలా ఈ టిప్స్ సూచిస్తున్న నిపుణులు!



చాలా మంది మేకప్ వేసుకోవడంపై పెట్టిన శ్రద్ధ, మేకప్ కిట్‌ని నీట్‌గా సర్దుకోవడంపై పెట్టరు. ఆఫీసుకు టైం అయ్యిందనో, రోజూ ఏం సర్దుతామన్న బద్ధకంతోనో వాటిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో అలాగే పడేస్తుంటారు. దీంతో కిట్ చిందరవందరగా కనిపించడంతోపాటు ఆయా మేకప్ వస్తువులు సమయానికి దొరకవు. పైగా కిట్ శుభ్రంగా లేకపోతే దాని ప్రభావం చర్మ ఆరోగ్యంపైనా పడుతుందంటున్నారు నిపుణులు. ఇలా జరగకూడదంటే, మేకప్ కిట్ లేదా మేకప్ సామగ్రిని భద్రపరచుకునే ర్యాక్‌ను నీట్?గా సర్దుకోవడం మంచిదంటున్నారు. ఇందుకోసం పలు టిప్స్ సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం!ఎలా పడితే అలా పడేయడం : చాలామంది మేకప్ సామగ్రిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో లేదంటే ఓ ప్లాస్టిక్ పౌచ్‌లో అలా పడేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ర్యాక్ చిందరవందరగా కనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అదే ర్యాక్‌లో ఓ మేకప్ ఆర్గనైజర్‌ను ఏర్పాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. అందులో లిప్?స్టిక్, ఐబ్రో పెన్సిల్స్, బ్రష్‌లు, పౌడర్లు, క్రీమ్‌లు వంటివి వేటికవే విడివిడిగా అమర్చుకుంటే ర్యాక్ నీట్‌గా కనిపిస్తుందని చెబుతున్నారు.

కొత్తవి కొనగానే : చాలా వరకు మేకప్ వస్తువుల గడువు తేదీ ఏడాది పాటు ఉంటుంది. మరికొన్ని 3–4 నెలల్లో ఎక్స్‌పైరీ అయిపోతాయి. కానీ, కొందరు గడువు తేదీ ముగిసిన వస్తువుల్ని బయట పడేయకుండా, కొత్తగా తెచ్చిన వస్తువుల్నీ ఇదే కిట్‌లో కలిపేస్తుంటారు. దీనివల్ల కిట్‌లో సామగ్రి పెరిగిపోయి చిందరవందరగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి, కొత్తవి కొనగానే మిగిలిపోయిన మేకప్ వస్తువుల్ని కిట్‌లో నుంచి తొలగించడం మంచిదని సూచిస్తున్నారు.

సోషల్ మీడియాలో చూసి బ్యూటీ ప్రొడక్ట్స్ కొంటున్నారా? - ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!

మేకప్ వస్తువుపై మూత : కొందరు హడావిడిలో మేకప్ వస్తువుల్ని వాడుకున్నాక వాటిపై క్యాప్ పెట్టకుండానే ర్యాక్‌లో పడేస్తుంటారు. దీనివల్ల వాటిలోని పదార్థాలు ఇతర సామగ్రికి అంటుకొని ర్యాక్ అంతా చిందరవందరగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పైగా ఆయా వస్తువులు ఇలా బయటికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల వాతావరణంలోని తేమ వాటి పైకి చేరి బ్యాక్టీరియా, ఇతర క్రిములూ వృద్ధి చెందే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రతి మేకప్ వస్తువుపై ఎప్పుడూ మూత పెట్టే ఉంచడం మేలట.బ్రష్ క్లీన్ చేయడం : మేకప్ బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం వల్ల కూడా కిట్ చిందరవందరగా, అపరిశుభ్రంగా మారిపోతుంది. వాటికి అంటుకున్న అవశేషాలే ఇందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. పైగా దీనివల్ల చర్మ ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. కాబట్టి, క్రమం తప్పకుండా ఆయా బ్రష్‌లను క్లీన్ చేసుకోవడం తప్పనిసరంటున్నారు.ఇయర్ బడ్స్ : కంటి మూలలు, ముక్కు దగ్గర ఇలాంటి ప్రదేశాల్లో మేకప్ పరచుకునేలా చేయడానికి ఇయర్ బడ్స్‌ను వాడుతుంటారు. కొందరు ఉపయోగించిన బడ్స్ కూడా మేకప్ కిట్‌లోనే పడేస్తుంటారు. ఇలా ఒకసారి ఉపయోగించింది మళ్లీ వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కిట్ కూడా చిందరవందరగా మారకుండా ఉంటుందని చెబుతున్నారు.రోజూ ఉపయోగించేవి : అన్ని మేకప్ వస్తువుల్నీ రోజూ ఉపయోగించచ్చు. ఉపయోగించకపోవచ్చు. కానీ, రోజూ మేకప్ వేసుకునే వారు కన్సీలర్, లిప్?స్టిక్, ఐలైనర్, మాయిశ్చరైజర్.. ఇలాంటి ప్రాథమిక వస్తువుల్ని మాత్రం వాడుతుంటారు. కాబట్టి, ఇలాంటి వస్తువుల్ని కిట్‌లో ముందు వరుసలో అమర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వెనక వైపు ఎక్కువగా హెయిర్ కేర్ వస్తువులు : మేకప్ అంటే స్కిన్ కేర్ మాత్రమే కాదు,

# నిజాయితీగా పని చేసేవారికి ఓటు వేసి గెలిపించండి : గండూరి. రమేష్




**సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో 38వ వార్డు ఇండిపెండెంట్గా గండూరి రమేష్ సుడిగాలి ప్రచార నిర్వహించారు, ఓటరు మహాశయులకు నిజాయితీగా పనిచేసి ప్రజల సమస్యల మీద నిలదీసి ప్రజల పక్షాన నిలబడిన నాయకులకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు, నేను అనునిత్యం ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై ప్రజా పోరాటం చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు, మీ అమూల్యమైన ఓటు నాకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రజల విజ్ఞప్తి చేశారు

# 23 వార్డులో బిజెపి పార్టీ విస్తృత ప్రచారం :

### బిజెపి పార్టీ అభ్యర్థి పిడమర్తి నాగేశ్వరి(శారీ)ని భారీ మెజారిటీతో గెలిపించాలి



**సూర్యాపేట,** సూర్యాపేట మున్సిపాలిటీ 23వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని పిడమర్తి నాగేశ్వరి ( శౌరీ) కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల ని ఆమె కోరారు. అవినీతిని కాకుండా అభివృద్ధిని చూసి ఓటేయాలని ఆమె అన్నారు. 11వ తేదీన జరుగు మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డ్ అభ్యర్థి గా పోటీలో బిజెపి పార్టీ కమలం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె వార్డు ప్రజలను వేడుకున్నారు.

# అభివృద్ధి కావాలా- కారు గుర్తుకు ఓటెయ్యండి...!



**సూర్యాపేట** సూర్యాపేట పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ 39వ వార్డు బి.ఆర్. ఎస్ అభ్యర్థి దంతాల సాయి ప్రియ గడప గడప ప్రచారం నిర్వహించారు, అభివృద్ధి కావాలంటే బి ఆర్ ఎస్ పార్టీ కి అత్యధికఓట్లు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. టిఆర్ఎస్ హయాంలో మెడికల్ కాలేజీ, కలెక్టర్ కార్యాలయం, ట్యాంక్ బండ్, పేద ప్రజలకు మంచినీటి వసతి, రోడ్లు మురుగు కాలువలు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, పథకాలు అమలు చేశామని, కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఇలాంటి పథకాలు ఏమీ లేవని ప్రజలకు తెలియజేశారు, నేను మీ వెంటే ఉంటాను మీ సమస్యలలో పాలుపంచుకుంటాను నన్ను అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీ తోటి గెలిపించి మున్సిపాలిటీ కౌన్సిలర్గా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు, వార్డులో విస్తృత ప్రచారం ప్రజల మద్దతు: 39 వార్డులో ప్రజలు టిఆర్ఎస్ బాట, ప్రజల మద్దతు కారు గుర్తుకు ఉన్నట్టు తెలుస్తుంది, స్థానికులు వారి మాటల్లో తెలియజేశారు మా ఓటు కారు గుర్తుకే వేస్తాము మా సమస్యలు పరిష్కారం కావాలంటే కారు గుర్తు గెలవాలి ఆ సమస్యలు పోవాలి.

# దానిమ్మ వీరికి విషంతో సమానం.. తిన్నారో ఈ సమస్యలు ఖాయం..



ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఫలం దానిమ్మ అంటే ఎవరికి ఇష్టం ఉండదు.. మెరిసే ఎర్రటి గింజలు కేవలం రుచికరమే కాదు.. అంతులేని ఆరోగ్య రహస్యాల గనులు కూడా.. రోజూ ఒక దానిమ్మ పండు తింటే డాక్టరుతో పనే ఉండదని అందరూ అంటుంటారు.. కానీ అది అందరికీ నిజం కాదా..? అసలు దానిమ్మను ఎవరెవరు ముట్టకూడదు? అనేది తెలుసుకుందాం..ఎర్రటి రంగులో ముత్యాల్లా మెరిసే దానిమ్మ గింజలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు.. అంతులేని ఆరోగ్య రహస్యాల గనులు. విటమిన్ సి, ఐరన్, యాంటీఆక్సిడెంట్ల కలయిక అయిన దానిమ్మను రోజూ తీసుకోవడం వల్ల మీ శరీరంలో జరిగే మార్పులు తెలిస్తే ఆశ్చర్యపోతారు. అయితే అందరికీ ఇది మేలు చేయదు. అసలు దానిమ్మ ఎవరికి లాభం..? ఎవరికి నష్టం అనేది ఇప్పుడు తెలుసుకుందాం.అంతులేని ఆరోగ్య ప్రయోజనాలు..దానిమ్మలోని పాలీఫెనాల్స్ కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. ఇందులో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉన్నాయి. రక్తం గడ్డకట్టకుండా నిరోధించడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇందులోని ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.గ్యాస్,వాపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ పెరగాలంటే దానిమ్మ బెస్ట్ ఆప్షన్. ఐరన్ లోపంతో బాధపడేవారికి ఇది గొప్ప ఔషధం. ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే శక్తి దీనికి ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.చర్మ సౌందర్యం వయసు పెరగడం వల్ల వచ్చే ముడతలు, మచ్చలను దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు తగ్గిస్తాయి. చర్మం కాంతివంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.వీరు మాత్రం జాగ్రత్తగా ఉండాలి..దానిమ్మ అందరికీ మంచిది కాకపోవచ్చు. ఈ కింది సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి లేదా డాక్టర్ సలహా తీసుకోవాలి..తక్కువ రక్తపోటు: దానిమ్మ రక్తపోటును తగ్గిస్తుంది. కాబట్టి ఇప్పటికే లో బీపీ ఉన్నవారు దీనిని అధికం గా తీసుకోకూడదు.మందులు వాడుతున్న వారు: కొన్ని రకాల మందుల ప్రభావాన్ని దానిమ్మ మారుస్తుంది. ఏదైనా దీర్ఘకాలిక వ్యాధికి చికిత్స పొందుతున్న వారు జాగ్రత్త వహించాలి.అలెర్జీ: కొంతమందికి దానిమ్మ తింటే దురద, వాపు, వాంతులు అవుతాయి. అటువంటి వారు వెంటనే మానేయాలి.మధుమేహం: షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారు దానిమ్మను పరిమితంగానే తీసుకోవాలి.కడుపు సమస్యలు: గ్యాస్ట్రిక్ లేదా అల్సర్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిది.మితంగా తింటే దానిమ్మ మహా ఔషధం. మీ శరీర తత్వాన్ని బట్టి సరైన మొత్తంలో దానిమ్మను మీ డైట్‌లో చేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్....

### బి ఆర్ ఎస్ పార్టీలో మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు....




**వికారాబాద్ జిల్లా జిల్లా ఫిబ్రవరి 9**
పూడూరు మండలం మంచన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మెంతల్ మహిపాల్ ఉమ రాణి, రాఘవేందర్ తదితరులు, నేడు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది....లివారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకు వెళ్తున్న నమస్తే





**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 9:** పరిగి పట్టణంలో 12వ వార్డు టీచర్స్ కాలనీలో కౌన్సిలర్ అ ప్రచారంలో దూసుకు వెళ్తున్న కాంగ్రెస్టి రామకృష్ణారెడ్డి అన్న గెలుపు కోసం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి టిపిసిసి మేంబర్ రితిక్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అందరితో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున రామకృష్ణారెడ్డి ఫస్ట్ టైం కౌన్సిలర్ గా నిలబడ్డాడు కాబట్టి మీరందరూ కలిసి ఆయనను గెలిపిస్తే ఖచ్చితంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మనం పరిమిలో ఎమ్మెల్యే మనదే కాబట్టి ఈ గల్లిని అభివృద్ధి పరిచే విధంగా కచ్చితంగా యువ నాయకుడు కాబట్టి అభివృద్ధి చేస్తానని చెప్తున్నాను ప్రతి ఒక్కరు కష్టపడి కౌన్సిలర్ను గెలిపించాలని చెబుతున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# నస్కల్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉమా రామ్మోహన్ రెడ్డి




**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 9** :మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని నస్కల్ లో 1వ,9వ వార్డుల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులు దండు శోభారాణి,ముట్టుపూరి లక్ష్మీ చంద్రయ్యలతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరు గెలవడంతో చైర్మన్ మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉంటాడు కాబట్టి పరిగి అభివృద్ధి పరుచుకోవచ్చని చెప్తున్నాను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# 8వ వార్డులో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు





**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 9** డివిజన్మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి విస్తృతం గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి హాబీబున్నిసా బేగం ,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ ఇంటింటి వెళ్లి ప్రజల ను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్గా గెలిస్తే పరిగి మున్సిపాలిటీ మరింత అభి వృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇప్పలపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన..

### పంచాయతీ రాజ్ రూరల్ ఎంప్లాయ్మెంట్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ



**శంకరపట్నం: ఫిబ్రవరి/08:** శంకరపట్నం మండలంలోని స్వయం సముద్ర మౌలిక వస్తున్న టువంటి గ్రామ పంచాయతీ విభాగంలో జిల్లా స్థాయి నుంచి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనటువంటి ఇప్పల పల్లి గ్రామ పంచాయ తీలో ఉన్నటువంటి మౌలిక వసతులను ఆదివారం రోజు పంచాయతీ రాజ్ రూరల్ ఎంప్లాయ్మెంట్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ గ్రామపంచాయతీ సందర్శించి మౌలిక వసతులను పరిశీలించి పలు సూచన సలహాలు చేసి సంతృప్తి వ్యక్త పరచడం జరిగింది.ఈ సందర్భంగా ఇప్పలపల్లి గ్రామపంచాయతీ అవార్డు సాధించాలని ఆకాంక్షను వారు వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ భూనీళా సమేత మత్స్యగిరీంద్ర స్వామి ఊరేగింపు




**శంకరపట్నం ఫిబ్రవరి/08:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గుట్టపై వెలసిన శ్రీ భూనీళా సమేత మత్స్యగిరీంద్ర స్వామి వారు ఆదివారం బ్రహ్మోత్సవాలు ముగించు కొని, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కొత్తగట్టు మరియు గొల్లపల్లి గ్రామా లలో స్వామివారిని వాహనంలో ఊరేగింపు చేయడం జరిగింది. స్వామివారికి భక్తులు, గ్రామ ప్రజలు, కొబ్బరికాయలు, పూలు, పండ్లతో స్వామివారిని దర్శించుకొని, మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన నిఖిలశ్రీని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8**
ఇటీవల విడుదలైన గ్రూప్--1 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన భాగం నిఖిలశ్రీని పశ్చిమ ఇబ్రహీం పట్నంలోని ఆమె నివాసంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.తన చిన్ననాటి స్నేహితుడైన వెంకట రవి శ్రీరామచంద్ర కూతురు డిప్యూటీ కలెక్టర్‌గా ఎన్నికవ్వటం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. నిఖిలశ్రీ సాధించిన ఈ విజయం మన జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమెను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి ఎదిగేలా చేసిన ఆమె తల్లిదండ్రులు వెంకట రవి శ్రీరామచంద్ర , గీతల గకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కబ్జా కోరల్లో గ్రామ కంఠం భూములు





**భాకరాపేట,** చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీ 167 వ సర్వే నెంబర్ లో ఉన్న గ్రామ కంఠం భూములు 32 ల సెంట్లును స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి పూర్తిస్థాయిలో కబ్జా చేస్తున్న వైనం. పలు విమర్శలకు దారి తీసింది. మఠం వడ్డిపల్లి సమీప ప్రాంతంలో ఉన్న 32 సెంట్లు గ్రామ కంఠం భూమి ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించబడిన భూమిగా గుర్తించబడింది. అయితే ఆ భూమి పై కన్నేసిన ఒక కబ్జా కోరు పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణం కోసం పునాదులు తీసి బెస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణ పనులు చేపట్టారు. దీనిపై స్థానికులు స్పందించి కబ్జా చేస్తున్న వ్యక్తిని నిలదీయడంతో మీకు దిక్కున చోటుకు వెళ్లి చెప్పుకోమని అతను ఎదురుదాడికి దిగుతున్నారు. ఇదంతా చూస్తున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి మండల ఎంపీడీవోలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో భూ బాగోతాలు పెద్దోళ్ల చేతుల్లోకి వెళ్లడం వల్ల ప్రజల కనీస అవసరాల కోసం కావలసిన ప్రభుత్వ భూమి కంటి చూపు మేరకు కూడా భవిష్యత్తులో కనబడక పోతుంది అనడం ఏమాత్రం అతిశయోక్తి లేదు. దీనిపై స్థానికులు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నను పట్టించుకునే నాధుడే లేకపోవడంతో అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రజల అవసరాల కోసం ఉన్న గ్రామకంఠ భూములను కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# భవాని పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన

### కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీ సీసీ బ్యాంక్ ) చైర్మన్ నెట్టెం రఘురాం





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8 :** పెనుగంచిప్రోలు గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్, అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులువాసిరెడ్డి బెనర్జీ సతీమణి వాసిరెడ్డి భవాని నిన్న రాత్రి పరమపదించారు. ఈ దుర్వార్త తెలుసుకున్న మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీ సీసీ బ్యాంక్ ) చైర్మన్ నెట్టెం రఘురాం ఈ రోజు ఉదయం వారి నివాసానికి చేరుకొని భవాని పార్థివ దేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ అపార లోటును తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. శంకర భవాని ఆత్మకు శాంతి చేకూరాలని, వాసిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనస్ఫూర్తిగా సంతాపం వ్యక్తం చేశారు.

# పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ నియామకం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 9**
జగ్గయ్యపేట పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ ఉమ్మర్ ని నియమిస్తూ, నియామక పత్రాన్ని ఈరోజు తమ నివాసంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగయ్యపేట్ట పట్టణంలో నివసిస్తున్న ముస్లిం మైనారిటీ వర్గాల సమస్యలపై కమిటీ నిరంతరం స్పందిస్తూ, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ముస్లింల సంక్షేమం కోసం కమిటీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్వర్, షేక్ మదార్, షేక్ అస్లాం, షేక్ అక్బర్, దర్గా చైర్మన్ షేక్ రఫీ, షాది ఖానా చైర్మన్ సయ్యద్ షబ్బు, ఎమ్మెల్యే పీఏ నాగుల్ మీరా, వివిధ హోదాల్లో ఉన్న మత పెద్దలు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు ఇచ్చింది మోదీ.... తెచ్చింది బండి

**కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?**
**ఒక్క హామీనైనా నెరవేర్చిందా?**
**మున్సిపాలిటీలకు ఐదు పైసలైనా ఇచ్చిందా?**
**నిధులు ఇచ్చింది మోదీ....తెచ్చింది బండి**
**రెండేళ్లలో కాంగ్రెస్ ఇచ్చింది గాడిద గుడ్డు**
**పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేస్తే ట్యాక్స్ పెంచుతారు**
**తస్మాత్ జాగ్రత్త**
**సర్కార్, పేదల జాగాలు కబ్జా చేసినందుకు బీఆర్ఎస్ కు ఓటేయాలి?**
**ఆ పార్టీకి ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే...**
**చొప్పదండి ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కామెంట్స్...**





**కరీంనగర్** కార్పొరేషన్ తోపాటు చొప్పదండిసహా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులిచ్చింది కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వమే తే... ఆ నిధులు తీసుకొచ్చి తాము అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అట్లాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. "రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ఒక్క రూపాయి ఇవ్వలేదు. 6 గ్యారంటీలను అమలు చేయలేదు. ఎన్నికలొస్తున్నయని తెలిసి కూడా నిధులు విడుదల చేయలేదు. అట్లాంటప్పుడు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి"అని ప్రశ్నించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ స్థలాతోపాటు ప్రజల జాగాలను కబ్జా చేసి అరాచకాలు చేసిన బీఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఒక్కసారి బీజేపీకి అవకాశమిస్తే కరీంనగర్ కార్పొరేషన్, చొప్పదండిసహా మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల ఇంఛార్జ్ సురభి నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.... రాష్ట్రంలో చొప్పదండిసహా మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే.... వీధిలో వెలిగే విద్యుత్ లైట్ మొదలు రోడ్లు, డ్రైనేజీ, నీళ్ల సరఫరా, పార్కుల ఏర్పాటు దాకా అన్నీ మోదీగారు ఇచ్చే నిధులతోనే. చొప్పదండికి అమ్రుత్ 2 ద్వారా రూ.36 కోట్ల 30 లక్షలు, 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.5 కోట్ల 57 లక్షలు స్వచ్ఛ భారత్ ద్వారా రూ.42 లక్షల 66 వేలు కేంద్రం ఇచ్చింది. స్వనిధి ద్వారా 1611 మందికి రూ.2 కోట్ల 94 లక్షల లబ్ది పొందారు. చొప్పదండిలో ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను అందించడంతోపాటు టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించాను. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో చొప్పదండి అభివృద్ధి చెందలేదు. అనేక సమస్యలున్నాయి. 2022 లో రూ.33 కోట్లతో ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులు ఇంకా పూర్తి కాలేదు.పట్టణంలో రెండు కోట్ల రూపాయల తో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఆగిపోయి మూడేళ్లు అవుతున్న పట్టించుకునే వాళ్ళు లేరు. రోడ్డు పైనే కూరగాయలు, పండ్లు అమ్మకాలు జరుగుతున్న దుస్థితి. పదేళ్ల క్రితం ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం ఇంకా పూర్తి కాలేదు.చొప్పదండి పట్టణానికి మంచి నీరు రావడం లేదు.పక్కన ఉన్న నగునూరు నుంచి మెషిన్ భగీరథ నీరు తీసుకురావాల్సి ఉండగా 50 కిలోమీటర్లు దూరంలో ఉన్న వేములవాడ మండలం నుంచి భగీరథ నీరు సరఫరా అవుతుంది. పట్టణంలోని కుడి చెరువును ఇప్పటి వరకు అభివృద్ధి చేయలేదు. పట్టణంలోని అంతర్గత రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్న పట్టించుకోవడం లేదు. చొప్పదండి చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తా. ఇంటింటికీ మంచి నీళ్లు అందిస్తా. కుడి చెరువును అభివృద్ధి చేయిస్తా. కొత్త రోడ్లను నిర్మిస్తా. చొప్పదండి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. చొప్పదండి ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తా. వీటితోపాటు వార్డుల వారీగా నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా. ఆలయాలు, బోర్లు, డ్రైనేజీలు నిర్మిస్తా.ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలివి. మన టౌన్ అభివృద్ధి తలరాతను మార్చే ఎన్నికలివి. చొప్పదండి అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరు? మీ కోసం కొట్లాడిందెవరు? మీకు నిత్యం అందుబాటులో ఉండే నాయకులెవరు?...ఒక్కసారి ఆలోచించండి.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇచ్చారా? తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు నిరుద్యోగ భ్రుతి ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా? ఉద్యోగులకు జీతాలు, డీఏలు, ఈపీఎఫ్ బకాయిలు, , రిటైర్డ్ ఉద్యోగులకు బెన్ ఫిట్స్, పెన్షన్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మరి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? నమ్మి చేతి గుర్తుకు ఓటేస్తే.. ఏదో చేస్తారని కళ్లలో ఒత్తులు వేసుకుని చూసిన మాట వాస్తవం. కానీ రెండేళ్లలో నయాపైసా ఇయ్యని మూర్ఖత్వ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి? రెండేళ్లలో రూపాయి కూడా ఇయ్యనోళ్లు రాబోయే మూడేళ్లలో ఇస్తానంటే ఎలా నమ్మేది? మున్సిపల్ ఎన్నికలొస్తున్నయని ఓట్ల కోసం మళ్లీ దొంగ హామీలిస్తూ మరో 3 ఏళ్లు రాష్ట్రంలో మేమే అధికారంలో ఉంటాం కదా... వాటిని నెరవేరుస్తామంటూ మాయ మాటలు చెబుతున్నారు. ఆ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుంది. 5 ఏళ్ల నరక యాతన పడతారు....తస్మాత్ జాగ్రత్త.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు



**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8**
వత్సవాయి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సెంటర్ నందు ఆటో ఆటో స్టాండ్ నందు సమ్మె కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి రాము మాట్లాడుతూ కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు. అధిక పెనాల్టీ వేసే జీవో నెంబర్ 21న రద్దు చేయాలని కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. దేశంలో కోట్ల మంది ఉపాధి పొందుతున్న ట్రాన్స్పోర్టు రంగంలో ఎంవి యాక్ట్ సవరణ చట్టం ద్వారా ఓలా. ఊబర్ వంటి ప్రైవేటు, విదేశి కంపెనీ సర్వీస్లకు దేశంలో అవకాశం కల్పించారు. సహజ వనరులైన ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను అంబాని, అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రైవేటు కంపెనీలు లాభాలే పరమావధిగా విపరీతంగా ఆయిల్ ధరలు పెంచుతున్నారు. ఫలితంగా ఆటో, ట్రాలీ ఆటో, టాటా ఏస్, గూడ్స్ ఆటోల మెయిన్టెనెన్స్, స్పేర్పార్ట్స్ ధరలు, ఇన్సూరెన్స్ రేట్లు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆటోలకు కిరాయిలు లేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక వాహనాలు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అంతేకాక ఆర్టిఓ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు పెరిగాయి. ఓ 21 తెచ్చి ఇ చలానాల పేరుతో వేల రూపాయలు జరిమానాలు విధిస్తున్నారు. అన్ని రకాల ఆర్టిఓ టాక్స్, లైసెన్స్, గ్రీన్ టాక్స్ , రోడ్ టాక్స్ పెంచుకుంటూపోతున్నారు. మహిళలకు ఫ్రీ బస్ పథకం పెట్టిన తర్వాత ఆటో కార్మికుల కిరాయిలు తగ్గిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారు. వృత్తి నుండి దూరమవుతున్నారు. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆటో డ్రైవర్లకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, యం.వి. యాక్టు సవరణ చట్టం రద్దు చేయాలి.భారీ పెనాల్టీలు విధించే జీఓ నెం. 21 రద్దు చేయాలి.ఆటో ఉపాధిని దెబ్బతీసే ఓలా. ఓబర్ వంటి విదేశీ, ప్రైవేటీ కంపెనీలకు అనుమతి రద్దుచెయ్యాలి.-కేరళ రాష్ట్రంలో వలె ప్రభుత్వమే ఉచిత యాప్ పెట్టాలి. ఆటోల కొనుగోలుకు బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చెయ్యాలి.పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జె.శ్రీను ఎం.శ్రీను, నరసింహరావు,గోపి, గోవింద్, రమేష్ , శ్రీనుమధు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

# ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించాము

**రహదారులు నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు.**
**రూ 40కోట్లతో నియోజకవర్గములో ఆగిరిపల్లి మండలంలోని పలు గ్రామాల అనుసంధానం చేస్తూ 45 కిలోమీటర్లు బి, టి, రోడ్లు శరవేగంగా పనులు.**
**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ...**





**నూజివీడు: ఫిబ్రవరి 8.** నూజివీడు పట్టణంతో అనుసంధానం చేస్తూ నియోజకవర్గములోని అన్ని మండలాల్లో బి, టి, సి, సి, రోడ్లు ఇప్పటికే మునుపెన్నడూ లేని విధంగా రహదారులు నిర్మించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి. మరో అడుగు ముందుకేసి అభివృద్ధిలో రారాజుగా నిలిచారు. ఆగిరిపల్లి మండలంలో సుమారు.రూ.40కోట్లతో 45 కిలో మీటర్లు బి, టి, రోడ్లు నిర్మించడానికి కంకణం కట్టారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యి శరవేగంగా పనులు చేపడుతున్నారు. అడవి నెక్కలం నుండి ఆగిరిపల్లి వరకు. ఆగిరిపల్లి నుండి రావిచర్ల అడ్డరోడ్డు వరకు. ఆగిరిపల్లి నుండి చొప్పరమెట్ల, ఈదురగూడెం వరకు. వట్టిగుడిపాడు రామన్నగూడెం మీదగా నూజివీడు రాజీవ్ సర్కిల్ వరకూ రహదారుల పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసి నూజివీడు అభివృద్ధి కి ఇటు నూజివీడు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్న మంత్రివర్యులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి నియోజకవర్గము అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజక వర్గాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిస్తున్న మంత్రికి నియోజకవర్గ, ఆగిరిపల్లి మండల గ్రామాల ప్రజలు తమ కృతజ్ఞతలు హార్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా ఒక్క తట్ట మట్టికూడా వేయని రహదారులు కూడా ఇప్పుడు కోట్లు వెచ్చించి చక్కటి రోడ్లు నిర్మిస్తూ మా కష్టాలు గట్టు ఎక్కించి,మా చిరకాల కళ నెరవేరుస్తున్న మంత్రివర్యులు పట్ల ప్రజలు ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శాసన సభ్యులు ఉండడం మా అదృష్టం అని చిరకాలం మీరే మాకు శాసన సభ్యులుగా వుండాలని కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి శాస్వత చిరునామ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి.

# గార్లదిన్నె టీడీపీ మండల కన్వీనర్‌గా రంగనాయకులు ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు




**గార్లదిన్నె ఫిబ్రవరి 8 :**తెలుగుదేశం పార్టీ గార్లదిన్నె మండల కన్వీనర్‌గా నియమితులైన జానగొండ రంగనాయకులు నిన్న ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయనను పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకలంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లూరు బూత్ కన్వీనర్ మాలపాటి శాంతి కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తూర్పింటి నరేష్ కుమార్ లు రంగనాయకులును పూలమాలలు మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రంగనాయకులు గారి నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ముళ్లపోదలు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచిన కిష్టంపేట గ్రామ సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవీందర్



**కాల్వ శ్రీరాంపూర్:** కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద అధికంగా పెరిగిన ముళ్ళ పొదలను అలాగే పిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవీందర్ ఆధ్వర్యంలో,తొలగించి శుభ్రపరచినారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ, పనులను కొనసాగిస్తామన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య రవీందర్ తో పాటు మచ్చ సంపత్,తిప్పారపు చంద్రయ్య, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బోనాల పండుగను కనుల పండగగా జరుపుకున్న గ్రామస్తులు



**ఫిబ్రవరి 08 ( బాసర ) :**నిర్మల్ జిల్లా :బాసర మండల కేంద్రంలో కీర్గుల్( కె) గ్రామంలో బోనాల పండుగను కనుల పండుగగా జరుపుకున్నారు . అంగరంగ వైభవంగా పోచమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవార్లను పాలు పెరుగులతో. నైవేద్యలు సమర్పించారు.గ్రామస్తులు కులమతలకు అతీతంగా మేకలను బలి చేసి అమ్మవారికి పాడిపంటలతో చల్లగా వర్ధిల్లాలని మొక్కలు చెల్లించుకున్నారు చల్లగా ఉండాలని.భక్తులు వేడుకున్నారు.బోనాల పండగ వాతావరణంలో గ్రామస్తులు సంబరంగా పండగను జరుపుకున్నారు.

# రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకుల ప్రచారం





**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్ లో భాగంగా 41వ,డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి,చుక్క.సాయి ప్రదీప్ కు మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు,మెరుగు హనుమంతు గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మెరుగు హనుమంతు గౌడ్ మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు అయినటువంటి చుక్క సాయి ప్రదీప్, ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.ప్రదీప్ ని గెలిపిస్తే డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాడని,మీ ఇంట్లో మనిషిలా ఉంటూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని సందర్భంగా మెరుగు హనుమంతు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, డివిజన్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో రామగుండం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్,కొండపర్తి సంజీవ్,కాసిపేట శివాజీ,శ్యాం కుమార్, కిరణ్ కుమార్,అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఒప్పందానికి విరుద్ధంగా మెగా కంపెనీ

### ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేక ఛాయలు



**జైపూర్, ఫిబ్రవరి :8:**జైపూర్ మండలం శెట్టిపల్లికి చెందిన ఐదు రైతు కుటుంబాలు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాలు చేపడుతున్న మెగా కంపెనీ పై స్థానిక పీఎస్ లో ఆదివారం ఫిర్యాదు చేశామన్నారు.లీజ్ ఒప్పందానికి విరుద్ధంగా తమ వ్యవసాయ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లీజు భూమి రైతులు గౌడ పాపయ్య,తుండ్ల గట్టయ్య,దేవరాయ గట్టు,ఇగ్గడి గట్టయ్య ,తూర్కి రాజేశ్వరి మాట్లాడుతూ అగ్రిమెంట్ ప్రకారం తమకు రావాల్సిన బకాయి డబ్బులు కంపెనీ చెల్లించలేదని ఆరోపించారు.వ్యవసాయ భూమిని మొత్తం ధ్వంసం చేసి, ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నఫలంగా లీజును రద్దు చేసుకొని, తమ భూమిని తమకు అందజేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఇప్పటికే మెగా కంపెనీ నిర్లక్ష్య ధోరణి వలన గ్రామాల్లో నిరసనలతో ఆందోళన పరిస్థితులు ఉద్రుతం అవుతున్నాయని, అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోందని కుందారం,శెట్టిపల్లి, నర్సింగాపూర్, బెజ్జాల వివిధ గ్రామాల స్థానికులు నిరాశ వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంతో భద్రత నిబంధనలు పాటించక, దుమ్ము ధూళితో రోజువారి జీవితాలపై ప్రభావం ఏర్పడడమే కాకుండా వివిధ సమస్యలు ఎదురవుతున్నాయని మెగా కంపెనీ పై వ్యతిరేక ఛాయలు పెరుగుతున్నాయని పలువురు సూచిస్తున్నారు.

# నేను మీ మనిషిని - ఆశీర్వదించాలని కోరిన

### 6వ వార్డ్- కాంగ్రెస్ అభ్యర్థి రాణి - చందూలాల్.



**బైంసా:ఫిబ్రవరి 08** కాలనీ అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాణి చందులాల్ కోరారు, తన ఎన్నికల్లో ప్రచా రంలో భాగంగా ఆరో వార్డులో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. గత 10 సంవత్సరాలు నాలుగవ వార్డులో చేసిన అభివృద్ధిని గమనించి ప్రజలు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు, గత పది సంవత్సరాలుగా వెనుకబడ్డ ఏపీ నగర్ గోపాల్ నగర్ శాస్త్రి నగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవు తుందని తెలియ జేశారు, ప్రజలు గమనించి అభివృద్ధికై పట్టం కట్టాలని కోరారు, ప్రచార కార్యక్ర మంలో మున్నూరుకాపు సంఘం నాయకులు రాజేశ్వర్, ఆత్మ డైరెక్టర్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



**ఎల్కతుర్తి :**సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు. లాటి చార్జీలను, పోలీస్ స్టేషన్లలో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు భాష బోయిన కనకమ్మ నేటి తరం మహిళలకు, కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమన్నారు. పేదరికం దిగువ కులం, నిరక్షరాస్యత ఏది కూడా సామాజిక విప్లవోద్యమానికి అడ్డంకి కాదు అనడానికి కనుకవ్వే నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి అందించిన ఎర్రజెండా నీడలోనే బిడ్డ కనకవ్వ కొనసాగడం,కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో ఎన్కౌంటర్లో అమరుడు కావడం వారి త్యాగాలకు నిదర్శనం అన్నారు. అలాంటి కుటుంబం నుండి భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా నేడు కొనసాగడం వారి విప్లవ వారసత్వానికి నిదర్శనమని, కనకవ్వ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్,గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాషబోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు,బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి.

# ఇంటి ఇంటికి ప్రచారం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాటిల్



**బైంసా :** పట్టణంలోని 25 వ వార్డులో నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు గౌరవ ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ భోజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని కులాలకు మతాలకు అన్ని వర్గాలకు సంబంధించిన పార్టీ అని సెక్యులర్ పార్టీ అని వర్గాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని నమ్మే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బైంసా పట్టణ కేంద్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇద్దామంటే కోర్టులో కేసు వేసి హైకోర్టు నుండి స్టే తీసుక వచ్చి బైంసా పట్టణ కేంద్రానికి ఒక్క ఇల్లు కూడా రానివ్వకుండా చేసిన పార్టీ ఎంఐఎం పార్టీ అని అన్నారు. ఇక్కడ పేద ప్రజల గురించి వాళ్లకు అవసరం లేదని వాళ్ళ సొంత రాజకీయ లాభం కోసం మాత్రమే రాజకీయం చేస్తారని అన్నారు.బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బైంసా పట్టణంని ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు మీరు ఇక్కడ మున్సిపల్ చైర్మన్ ను గెలిపిస్తే మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకువచ్చి ఇక్కడ ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు ఇచ్చి దేశంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా బైంసా పట్టణం యొక్క మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అని అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎలక్షన్ అయిన తర్వాత బైంసా మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపించి బైంసా మున్సిపాలిటీ దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో తదితరులు పాలుగోన్నారు

# పలు గ్రామం లలో భూమి పూజ చేశిన ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్



**బైంసా :** పట్టణం లోని మరియు అన్ని గ్రామం లోని లోకేశ్వరం మండలంలో రూ.రెండు కోట్ల ఎనబై లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ భవనాలు, అంగన్వాడి భవనాలు మరియు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు సంబంధించి మొత్తం రూ.రెండు కోట్ల ఎనబై లక్షల నిధులతో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులు అబ్దుల్లాపూర్ గ్రామంలో విఓ భవనం నిర్మాణం,వట్టోలి గ్రామంలో విఓ భవనం నిర్మాణం,ధర్మోర గ్రామంలో రెండు అంగన్వాడి భవనాలు మరియు విఓ భవనం నిర్మాణం,పంచగుడి గ్రామంలో విఓ భవనం నిర్మాణం,మోడం గ్రామంలో విఓ భవనం నిర్మాణం,లోకేశ్వరం మండల కేంద్రంలో విఓ భవనం నిర్మాణం,గాడ్ చందా గ్రామంలో విఓ భవనం నిర్మాణం,బాగపూర్ గ్రామంలో విఓ భవనం నిర్మాణం,రాజుర గ్రామంలో విఓ భవనం నిర్మాణం,మన్మధ్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ మరియు విఓ భవనం నిర్మాణం, కిస్టాపుర్ గ్రామంలో విఓ భవన నిర్మాణ,పోట్పెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బిలోలి గ్రామంలో వి ఓ భవనం నిర్మాణం,సత్గావ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్దే ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాలుగోన్నారు

# ప్రియమైన 49వ డివిజన్ నా కుటుంబ సభ్యులారా, ఈ ఎన్నిక నా కోసం పదవి కోసం కాదు



**గోదావరిఖని** మీ జీవితాల్లో మార్పు తీసుకురావాలనే, బాధ్యత తో మీ ముందుకు వస్తున్న ఒక సేవకుడి పోరాటం.నేను ఐత శివ కుమార్.ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎవరికైనా రక్తం అవసరమైతే -అర్ధరాత్రైనా పరుగెత్తిన వాడిని,హాస్పిటల్ బిల్లులతో ఇబ్బంది పడితే -- నా వంతు భారం మోసిన వాడిని,నిరుపేద ఆడపిల్ల పెళ్లి అంటే --తండ్రిలా నిలిచిన వాడిని.సేవే నా జీవితం…అదే నా రాజకీయ మార్గం.పాత 32వ డివిజన్ లో,కార్పొరేటర్గా ఉన్నప్పుడు,ఆఫీస్ చుట్టూ తిరగకుండా,ప్రజల ఇంటి తలుపు తట్టిన నాయకుడిని.రోడ్లు, డ్రైనేజీ, నీళ్లు, సర్టిఫికేట్లు,చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు“శివ ఉన్నాడు” అనే నమ్మకం కలిగించాను.ఇప్పుడు కొత్తగా ఏర్పడిన 49వ డివిజన్ ఇది నా బాధ్యత,ఈ డివిజన్ను,అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం కాకుండా,రామగుండానికి గర్వంగా నిలిచే డివిజన్గా మార్చడమే నా కల. ప్రతి వీధికి మంచి రోడ్డు ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం పారిశుద్ధ్యం, వీధి దీపాలతో భద్రత పేదలకి పథకాలు --దళారుల్లేకుండా యువతకు అవకాశాలు, మహిళలకు భరోసా ఇవి హామీలు కాదు…నేను చేసి చూపించిన అనుభవం తో చెప్పే మాటలు.కాబట్టి ఈసారి సీరియల్ నెంబర్: 06 ఏసీ గుర్తు పై,మీ అమూల్యమైన ఓటు వేసి,మీ మధ్యే పెరిగిన,మీ బాధను తన బాధగా భావించే మీ సేవకుడు ఐత శివ కుమార్ ను ఆశీర్వదించండి.మీ ఓటు నా గెలుపు కాదు…49వ డివిజన్ భవిష్యత్తుకు పెట్టే పునాది.

# ఘనంగా నదము గ్రంథావిష్కరణ

**ఫిబ్రవరి 08 ( బాసర ) :**నిర్మల్ జిల్లా :- బాసర ప్రముఖ రచయిత కవి సుప్పని సత్యనారాయణ, భీమన్న సాహితీ పీఠం అధ్యక్షులు రచించిన నదము గ్రంథావిష్కరణ జరిగింది.శ్రీ బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో రాష్ట్ర గీత రచయిత స్వర్గీయ డాక్టర్ అందెశ్రీ కుమారుడు దత్త సాయి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నాడు.వేద ఆశీర్వచన మండపంలో దత్త సాయి రచించిన నదము గ్రంథాన్ని అమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. అందెశ్రీ గత 35 సంవత్సరాలుగా క్షేత్రంతో మంచి అనుబంధం ఉందని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 తేదీన బాసరకు వచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకుని వెళ్ళేవారని గుర్తు చేశారు.వాక్కులమ్మ ప్రచురణలు పేరిట వారి సంకల్పంలో భాగంగా ఇప్పటివరకు 5 పుస్తకాలను ప్రచురణ చేస్తూ ఆరవ పుస్తకంగా నదము పుస్తకాన్ని కూడా ప్రచురణకు ముందుకు రావడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్టిస్ట్ బిక్కనూరి రవి,దాసరి రాజేష్, సుప్పని సాయి కృష్ణ,బొద్దుల హరికృష్ణ పాల్గొన్నారు.




న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

## 37 మంది అరెస్ట్, రూ. 65 కోట్ల లావాదేవీల గుర్తింపు.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 08, :** సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం మోపారు. సైబర్ నేరాలను అరికట్టడమే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. 2026 జనవరి మాసంలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లలో భాగంగా దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాలకు చెందిన 37 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్టుతో మొత్తం 26 కీలక కేసులను ఛేదించినట్లు అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఒ ఎస్ఐటీ) ఎం. శ్రీనివాసులు వెల్లడించారు. అరెస్ట్ అయిన నిందితులకు దేశవ్యాప్తంగా 86 కేసులతో సంబంధం ఉన్నట్లు విచారణలో తేలింది. వీరి బ్యాంక్ ఖాతాలను పరిశీలించగా సుమారు రూ. 65 కోట్ల భారీ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 79 సిమ్ కార్డులు, 62 డెబిట్ కార్డులు, 57 చెక్కు పుస్తకాలు , ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. యూకేలో ఇంజనీర్‌గా నటిస్తూ ఒక మహిళా నిందితురాలు మ్యాట్రిమోనీ సైట్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని నమ్మించి అనే ఫేక్ క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెట్టించింది. బాధితుడు రూ. 11.20 లక్షలు కోల్పోగా, ఈ కేసులో నిందితులకు సిమ్ కార్డులు సరఫరా చేసిన ఏపీకి చెందిన గెడ్డవలస రవికిరణ్, చోడిపల్లి గంగరాజులను అరెస్ట్ చేశారు. జనవరిలో జోనల్ సైబర్ సెల్స్ 1706 ఫిర్యాదులను స్వీకరించగా, 'సి-మిత్ర' చొరవతో 315 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. ఈ విభాగం ద్వారా మరో 13 మందిని అరెస్ట్ చేసి, రూ. 10.65 లక్షల నగదును బాధితులకు వెనక్కి ఇప్పించారు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రజలు ఉన్నతాధికారుల పేర్లతో వచ్చే వాట్సాప్, సోషల్ మీడియా మెసేజ్‌లను నమ్మి డబ్బులు పంపకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఎం. శ్రీనివాసులు సూచించారు. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో అధిక లాభాలు ఆశ చూపే స్కీమ్‌లను నమ్మకండి. కేవలం ఎస్ఈబీఐ గుర్తింపు పొందిన యాప్స్ ద్వారానే పెట్టుబడులు పెట్టండి. బ్యాంకుల పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు, ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. సీబీఐ, ఈడీ లేదా పోలీస్ అధికారులు ఫోన్ కాల్స్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరు. 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం చట్టంలో లేదు. భయపడి డబ్బులు పంపకండి. మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి. సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల మీ సొమ్మును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుంది. పోలీసుల సత్వర చర్యల వల్ల బాధితులకు చెందిన రూ. 71,91,371/- మొత్తాన్ని విజయవంతంగా రీఫండ్ చేయించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 314 మందిపై కేసులు నమోదు


DRUNK AND DRIVE REPORT FROM 06.02.2026 to 07.02.2026

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 20 |
| Gachibowli Tr PS | 31 |
| Narsingi Tr PS | 20 |
| Rajendranagar Tr PS | 21 |
| Miyapur Tr PS | 54 |
| Kukatpally Tr PS | 07 |
| Balanagar Tr PS | 34 |
| Jeedimetla Tr PS | 37 |
| Patancheru | 27 |
| KPHB Tr PS | 18 |
| Medchal Tr PS | 21 |
| RC Puram Tr PS | 27 |
| RC Puram (Kollur) | 00 |
| Total | 314 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 245 |
| 3 Wheeler | 10 |
| 4 Wheeler | 58 |
| Heavy vehicle | 01 |
| Total | 314 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 00 |
| 18-20 | 11 |
| 21-30 | 137 |
| 31-40 | 108 |
| 41-50 | 45 |
| 51-60 | 11 |
| 61 Above | 02 |
| Total | 314 |

| BAC Count | No of cases booked |
|---|---|
| 36 - 50 | 51 |
| 51-100 | 114 |
| 101-150 | 71 |
| 151-200 | 36 |
| 201-300 | 27 |
| 301-500 Above | 15 |
| Total | 314 |






**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 08, :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 314 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 245 ద్విచక్ర వాహనదారులు, 10 ఆటోలు, 58 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 272 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 27 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 15 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారన్నారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం లో మొత్తం 266 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో ముగ్గురికి జరిమానా, జైలు శిక్ష, 19 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 244 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు

# నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: జోయల్ డేవిస్, ఐపీఎస్



Actual Vehicle No.TS11EZ2836



Tampered No. Plate TS11EZ2836
(Actual vehicle No.TS11EZ2936)

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 08,** వాహనాల నంబర్ ప్లేట్లను మార్చడం లేదా ట్యాంపరింగ్‌కు పాల్పడటం తీవ్రమైన నేరమని, అటువంటి వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ హెచ్చరించారు. నంబర్ ప్లేట్ మార్చి ఇతర వాహన దారుడిని ఇబ్బందులకు గురిచేస్తున్న ఒక వ్యక్తిని చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళ్తితే........ మలక్‌పేటకు చెందిన సయ్యద్ అలీవుద్దీన్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం అసలు నంబర్ టీఎస్ 11ఈజెడ్ 2936 ను కావాలనే టీఎస్ 11ఈజెడ్ 2836 గా మార్చి వాడుతున్నాడు. ఈ క్రమంలో అసలైన వాహన యజమాని ఫహీమ్ అలీ, తన వాహనంపై వరుసగా ట్రాఫిక్ చలాన్లు వస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటపడింది. నిందితుడు చేసిన ఉల్లంఘనల వల్ల, అసలు యజమాని వాహనంపై 23 చలాన్లు తప్పుగా నమోదయ్యాయి. నిందితుడిపై చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో బి.ఎన్.ఎస్ సెక్షన్లు 319(2), 318(4) , మోటార్ వాహనాల చట్టం సెక్షన్లు 158, 177 కింద కేసు నమోదు చేశారు. నగరంలోని సిసిటివి , ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా ఇటువంటి ట్యాంపరింగ్ కేసులను సులభంగా గుర్తిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. మీ వాహన నంబర్ ప్లేట్లు ఎవరైనా దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే https://echallan.tspolice.gov.in, echallanhelpdesk.hyd@gmail.com,వాట్సాప్ నంబర్ 8712661690 కు ఫిర్యాదు చేయాలన్నారు. తప్పుడు నంబర్ ప్లేట్లు వాడటం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని జాయింట్ కమిషనర్ స్పష్టం చేశారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 08, :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం




ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని..నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై



ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మారబోతున్నాయని అన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, సీనియర్ కార్మిక నాయకులు నరేందర్, రవి, రావు, లక్ష్మారెడ్డి, సాంబశివరావు, అశోక్, ఖాజా మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మున్సిపాలిటీలో విజయడంకా మోగిస్తాం







## ఇంటింటి ప్రచారంలో గూడెం మధుసూదన్ రెడ్డి..

**పటాన్ చెరు, ఫిబ్రవరి 08.:** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి బహుమతిగా అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వార్డుల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరైన రోడ్ షోలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రుద్రారం, ఇస్నాపూర్ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ దశాబ్ది కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలో



ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని అన్నారు. ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి అనూహ్య మద్దతు లభిస్తోందని.. ఐదు మున్సిపాలిటీలలో భారీ విజయం నమోదు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది

## రాష్ట్ర కార్మిక , గనుల శాఖ మంత్రి డా. వివేక వెంకటస్వామి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 08, :** మున్సిపల్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోందని రాష్ట్ర కార్మిక , గనుల శాఖ మంత్రి డా. వివేక వెంకటస్వామి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పాశమైలారం, ఇస్నాపూర్, రుద్రారం, లక్డారం, చిట్కుల్ కార్నర్ మీటింగ్ లలో రాష్ట్ర కార్మిక , గనుల శాఖ మంత్రి డా. వివేక వెంకటస్వామి , టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, ఇంద్రేశం కోఆర్డినేటర్ పారిజాత నరసింహ రెడ్డి లతో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే రాష్ట్రంలో వెయ్యిరెట్ల అభివృద్ధి జరుగుతోంది. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో పుష్కలంగా నిధులు మంజూరవు తున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషి ని వివరించారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమానికి కృషి చేస్తుందని కొనియాడారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణంతో పాటు పేదలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.





కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,18,19, 20,21,22,23,24,25,26 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కావలి పద్మ, రెడ్డి ప్రణీత, కంజర్ల శ్రీవాణి, నీలం కవిత మధు ముదిరాజ్, జ్యోతి సంగన్నగారి, సుంకరి రవీందర్, ముత్యాలు కల్లూరి, పటోళ్ల మాధవి నరేందర్ రెడ్డి, మంజలి అలివేణి,





కొత్తగాది హనుమంత్, బురిగారి శోభ, గడ్డం శ్రీశైలం, గౌండ్ల భారతి, గడ్డం బాలమణి, కుమ్మరి నారాయణదాసు, కమ్మి రెడ్డి శరత్ చందర్ రెడ్డి, కేతావత్ వెంకటేష్, మన్నే రాఘవేంద్ర, లచ్చగౌని సరిత సుధాకర్ గౌడ్, జ్యోతి లక్ష్మారెడ్డి, బురిగారి అంజిరెడ్డి, గంగానోల్ల మల్లేశ్వరి, పెద్దబోదుల యాదయ్య, పెలిమేలి యదలక్ష్మీ, సందీప్ వర్ధన్ గౌడ్, భూయాన్కర్ నందీశ్వర్ , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

## రెండు రోజుల్లో 604 మందిపై కేసులు నమోదు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 08, :** నగర రహదారులపై భద్రతను పటిష్టం చేసేందుకు , రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీ సంఖ్యలో మద్యం బాబులు పట్టుబడ్డారు. ఫిబ్రవరి 06 , 07 తేదీల్లో నగరవ్యాప్తంగా నిర్వహించిన ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 604 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకే కాకుండా ఇతర అమాయక పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఉల్లంఘనల పట్ల తాము 'జీరో టాలరెన్స్' (సహించే ప్రసక్తే లేదు) విధానాన్ని అనుసరిస్తున్నామని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో మొత్తం పట్టుబడిన 604 మందిలో ద్విచక్ర వాహనదారులు: 492, త్రీ-వీలర్ (ఆటోలు): 42, ఫోర్-వీలర్ , ఇతర వాహనాలు: 70 పట్టుబడాయని తెలిపారు. పట్టుబడిన వారిలో మోతాదు స్థాయిలో మద్యం తీసుకున్నారని, 30-50 ఎంజీ 141 కేసులు, 51-100 ఎంజీ 238 కేసులు, 101-150 ఎంజీ 127 కేసులు, 151-200 ఎంజీ 61 కేసులు, 201-250 ఎంజీ 25 కేసులు, 251-300 ఎంజీ 07 కేసులు, 300 ఎంజీ పైబడి: 05 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.






## స్పెయిన్ వెళ్లాలనుకున్నాడు కానీ ఒక్క కాల్‌తో సీన్ రివర్స్.

టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా బోణీ కొట్టింది. అమెరికాపై జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్‌తో అదరగొడితే, బౌలింగ్‌లో మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. అయితే ఈ మ్యాచ్‌కు 48 గంటల ముందు వరకు సిరాజ్ అసలు వరల్డ్ కప్ ఆడుతాడని ఎవరూ ఊహించలేదు. స్వయంగా సిరాజ్ కూడా మరో దేశానికి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నాడు. కానీ ఒక్క ఫోన్ కాల్ ఆయన తలరాతను మార్చేసింది.టీ20 ప్రపంచకప్ 2026 కోసం ప్రకటించిన భారత జట్టులో మొదట మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. దీంతో ఆయన తన పర్సనల్ లైఫ్ మీద దృష్టి పెట్టాడు. తనకు ఇష్టమైన ఫుట్‌బాల్ క్లబ్ రియల్ మాడ్రిడ్ ఆడే మ్యాచ్ చూసేందుకు ఫిబ్రవరి 15న స్పెయిన్ వెళ్లేలా ప్లాన్ చేసుకున్నాడు. కానీ, సరిగ్గా టోర్నీకి ఒక రోజు ముందు హర్షిత్ రాణా గాయపడటంతో సెలెక్టర్ల చూపు సిరాజ్ వైపు మళ్లింది. బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అనారోగ్యం బారిన పడటంతో, మొదటి మ్యాచ్‌లోనే సిరాజ్ మైదానంలోకి దిగాల్సి వచ్చింది.భారత్ విజయం సాధించిన తర్వాత సిరాజ్ తన ని మాటను పంచుకున్నాడు. “సూర్య భాయ్ నాకు ఫోన్ చేసి.. మియా.. నీ బ్యాగ్ సర్దుకుని వెంటనే ముంబైకి వచ్చేయ్’ అన్నాడు. నేను జోక్ చేస్తున్నారేమో అనుకున్నాను. కానీ సూర్య భాయ్ సీరియస్ అని చెప్పాడు. ఆ తర్వాత సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజా భాయ్ నుంచి కూడా కాల్ రావడంతో అంతా నిజమేనని అర్థమైంది. నేను స్పెయిన్ వెళ్లాలనుకున్నాను, కానీ దేవుడు నాకోసం మరో గొప్ప ప్లాన్ రాశాడు” అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.

# ఎవడు మమ్మీ వీడు 5 బంతుల్లోనే భారత్‌ను ముంచేశాడు



టీ20 ప్రపంచకప్ 2026 ఆరంభ మ్యాచ్‌లో టీమిండియాను వణికించిన బౌలర్ ఎవరా? అని ఇప్పుడు క్రికెట్ లోకం ఆరా తీస్తోంది. వాంఖడే స్టేడియంలో భారత్‌పై అమెరికా ఏకపక్షంగా ఓడిపోతుందని అందరూ ఊహించారు. కానీ ఒక్క ఓవర్‌లో.. కేవలం 5 బంతుల వ్యవధిలో భారత టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు ఒక బౌలర్. ఆయనే షాడ్లీ వాన్ షాక్విక్. అంతర్జాతీయ స్థాయిలో పెద్దగా పరిచయం లేని ఈ 37 ఏళ్ల పేసర్, ఇప్పుడు టీమిండియా బ్యాటర్లకు పీడకలగా మారాడు.ఎవరీ షాడ్లీ వాన్ షాక్విక్?భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన షాడ్లీ వాన్ షాక్విక్ అసలు సిసలు సౌత్ ఆఫ్రికా వాసి. 1988లో కేప్ టౌన్‌లో జన్మించిన ఆయన, అక్కడే చదువుకుని క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. చాలా మంది భారత క్రికెటర్లు అమెరికాకు వెళ్లి ఆడుతున్నట్టే, షాడ్లీ కూడా మెరుగైన అవకాశాల కోసం అమెరికాకు వలస వెళ్లాడు. 2024 ఏప్రిల్‌లో కెనడాపై టీ20 అరంగేట్రం చేసిన ఈయన, కేవలం కొద్ది నెలల్లోనే తన పేస్ మాయాజాలంతో గుర్తింపు తెచ్చుకున్నాడు. 37 ఏళ్ల వయసులో కూడా కుర్రాడిలా నిప్పులు చెరిగే బంతులు వేయడం ఆయన ప్రత్యేకత.ఆ 5 బంతులు.. 3 వికెట్లు.. భారత్ విలవిలభారత ఇన్నింగ్స్ పవర్‌ప్లే చివరి ఓవర్‌లో (6వ ఓవర్) షాడ్లీ చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఆ ఓవర్ రెండో బంతికి కుదురుగా ఆడుతున్న ఇషాన్ కిషన్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత అదే ఓవర్ 5వ బంతికి తిలక్ వర్మను, చివరి బంతికి శివం దూబేను పెవిలియన్ పంపాడు. కేవలం 5 బంతుల వ్యవధిలో ముగ్గురు కీలక బ్యాటర్లను అవుట్ చేయడంతో భారత్ 46 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. డెత్ ఓవర్లలో మళ్లీ వచ్చి అర్ష్‌దీప్ సింగ్‌ను అవుట్ చేయడంతో ఆయన ఖాతాలో మొత్తం 4 వికెట్లు చేరాయి.

అమెరికాకు దొరికిన వజ్ర షాడ్లీ వాన్ షాక్విక్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, లోయర్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించే ఆల్‌రౌండర్ కూడా. భారత్‌పై తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 25 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసి అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. వాంఖడే వంటి బ్యాటింగ్ పిచ్‌పై స్టార్ బ్యాటర్లను కట్టడి చేసిన తీరు చూస్తుంటే, ఈ వరల్డ్ కప్‌లో అమెరికా జట్టు ఇతర పెద్ద జట్లకు కూడా గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడకపోతే షాడ్లీ అమెరికాకు చారిత్రక విజయాన్ని అందించి ఉండేవాడు.

# ముంబైలో సూర్య ప్రతాపం

ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, అమెరికా మధ్య జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 ఉత్కంఠభరిత పోరులో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసింది. ఒకానొక దశలో పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ భారత్‌ను కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన వీరోచిత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అమెరికా బౌలర్ల ధాటికి స్టార్ బ్యాటర్లు విఫలమైనా, సూర్య ఒంటరి పోరాటం చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు.టాస్ గెలిచిన అమెరికా ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.




ఊహించినట్టే అమెరికా బౌలర్లు భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. ఓపెనర్ అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ కాగా, ఇషాన్ కిషన్ (20), తిలక్ వర్మ (25) కాసేపు పోరాడారు. అయితే అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాక్విక్ వేసిన ఆరో ఓవర్లో మ్యాచ్ మలుపు తిరిగింది. ఒకే ఓవర్లో ఇషాన్, తిలక్, శివం దూబేలను అవుట్ చేసి భారత్ నడ్డి విరిచాడు. పవర్‌ప్లే ముగిసేసరికి భారత్ 46 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ కూడా విఫలమవడంతో భారత్ వంద పరుగులు దాటడం కష్టమే అనిపించింది.క్లిష్ట సెంచరీ పూర్తి చేసిన సూర్య, చివరికి 49 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 84 పరుగులు చేసి ఔటయ్యాడు. అక్షర్ పటేల్(14)తో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 161 పరుగుల గౌరవప్రదమైన స్కోరును సాధించగలిగింది.అమెరికా బౌలర్లు అద్భుతంగా రాణించినప్పటికీ, మ్యాచ్ చివరలో ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయపడటం ఆ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. మెయిన్ బౌలర్ అలీ ఖాన్ 18వ ఓవర్ వేస్తూ మధ్యలోనే మైదానాన్ని వీడగా, అతని ఓవర్‌ను పూర్తి చేసిన శుభమ్ రంజనే కూడా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఇక 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగనున్న అమెరికాను భారత బౌలర్లు ఎలా అడ్డుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. బుమ్రా లేని లోటును మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ భర్తీ చేయాల్సి ఉంది. వాంఖడే పిచ్‌పై మంచు ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం భారత్‌కు సవాలుతో కూడుకున్న పని.

# కొత్త ఆదాయపు పన్ను చట్టం రూల్స్ డ్రాఫ్ట్ రిలీజ్! ఇందులో కొత్తగా తెచ్చిన మార్పులు ఏంటంటే..?




ఆదాయపు పన్ను శాఖ 2026 ఆదాయపు పన్ను నియమాల ముసాయిదాను విడుదల చేసింది. ఈ కొత్త నియమాలు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానున్నాయి. పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులను తగ్గించడానికి ఈ ముసాయిదా నియమాలు ఆదాయపు పన్ను రిటర్న్ ([illegible]) దాఖలు ఫారమ్‌ను సులభతరం చేస్తాయి. కొన్ని సందర్భాల్లో మూలధన ఆస్తులను కలిగి ఉన్నట్లు పరిగణించే కాలం, జీరో కూపన్ బాండ్లకు సంబంధించిన నియమాలు, మౌలిక సదుపాయాల కంపెనీల దరఖాస్తు ప్రక్రియ వంటి అనేక ఇతర అంశాలను కూడా ఈ ముసాయిదా నియమాలు స్పష్టం చేస్తాయి.ఈ ముసాయిదా నియమాలు, ఫారమ్‌లను 2026 ఫిబ్రవరి 22 వరకు 15 రోజుల పాటు పబ్లిక్ డొమైన్‌లో ఉంచారు. వాటాదారులు, ప్రజలు వాటిని జాగ్రత్తగా చదవాలని, నియమాల తయారీ ప్రక్రియను మరింత భాగస్వామ్యం, ప్రభావవంతంగా చేయడానికి సూచనలను అందించాలని జదీఖ అభ్యర్థించింది. నంగియా గ్లోబల్ భాగస్వామి సందీప్ జున్‌జున్‌వాలా ప్రకారం.. ఆదాయపు పన్ను ఫారమ్‌లు సరళీకృతం చేశారు, పాత ఆల్ఫాన్యూమరిక్ పేర్ల ద్వారా కాకుండా 1 నుండి 190 వరకు ఉన్న సీరియల్ నంబర్‌ల ద్వారా గుర్తించారు. చట్టపరమైన లేదా పరిపాలనా గందరగోళాన్ని నివారించడానికి ఫారమ్‌ల భాషను కూడా స్పష్టంగా, సులభంగా అర్థం చేసుకోవడానికి వీలుగా మార్చారు. అయితే డ్రాఫ్ట్ ఫారమ్ 26కి మరిన్ని మార్పులు అవసరం కావచ్చు అని అన్నారు.కొత్త ఐటీఆర్ ఫారమ్‌లుపన్ను చెల్లింపుదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఫారమ్‌లను రూపొందించామని జదీఖ పేర్కొంది. అన్ని ఫారమ్‌లలో ఉన్న సమాచారం ప్రామాణికం చేశారు. ఇది సమ్మతి భారాన్ని తగ్గిస్తుంది. ఈ ఫారమ్‌లు ఆటోమేటిక్ సయోధ్య, ప్రీ-ఫిల్ వంటి లక్షణాలతో వస్తాయి, ఇవి లోపాల సంభావ్యతను తగ్గిస్తాయి, రిటర్న్ ఫైలింగ్‌ను సులభతరం చేస్తాయి.తక్కువ నియమాలుప్రస్తుతం 1962 ఆదాయపు పన్ను నియమాలలో 511 నియమాలు, 399 ఫారమ్‌లు ఉన్నాయి. కొత్త ముసాయిదా నియమాలు వీటిని 333 నియమాలు, 190 ఫారమ్‌లకు తగ్గించాయి. ప్రభుత్వం రెండు కొత్త నావిగేటర్లను ప్రారంభించింది. ఒకటి పాత, కొత్త నియమాలను పోల్చడానికి, మరొకటి పాత, కొత్త రూపాలను మ్యాప్ చేయడానికి. సూచనలను నియమం, రూపం ద్వారా సమర్పించవచ్చు.

# మంచి నీళ్ల ధరకే ముడి చమురు..! ఇండియా నిర్ణయంతో చైనాకు లాభం




ఒకప్పుడు భారత శుద్ధి కర్మాగారాలకు ఎక్కువగా సరఫరా అయిన రష్యన్ చమురు ఇప్పుడు తన మార్గాలను మార్చుకుంది. భారత్, అమెరికా మధ్య ఇటీవలి వాణిజ్య ఒప్పందం రష్యాకు ఇబ్బందులను సృష్టించింది, దీని ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొరుగున ఉన్న చైనా ఇప్పుడు పొందుతోంది. అమెరికా ఒత్తిడి, సుంకం మినహాయింపుల షరతు కారణంగా భారత్, రష్యన్ చమురు కొనుగోళ్లను తగ్గించింది, దీనితో చైనాకు లాభం కలుగుతోంది.ఈ మొత్తం విషయానికి మూలం భారత్, అమెరికా మధ్య ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం. భారత్ నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై అమెరికా సుంకాలను తగ్గించింది, కానీ దీనికి ఒక ముఖ్యమైన షరతు ఉంది. అదేంటంటే.. భారత్, రష్యా నుండి ముడి చమురు కొనుగోలును ఆపివేసినా లేదా గణనీయంగా తగ్గించినా మాత్రమే ఈ పన్ను మినహాయింపు అమలు అవుతుందని అమెరికా స్పష్టం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం భారత్ ఇప్పుడు తన ఇంధన అవసరాల కోసం రష్యాపై కాకుండా అమెరికా, వెనిజులా వంటి దేశాలను ఆశ్రయించాల్సి వచ్చింది. దీని ప్రభావం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. ఒకప్పుడు చౌకైన రష్యన్ చమురుతో నిండి ఉన్న భారతీయ శుద్ధి కర్మాగారాలు ఇప్పుడు ఖాళీగా ఉన్నాయి. భారత్ కొనుగోళ్లు తగ్గించడంతో రష్యాలో చమురు నిల్వలు పేరుకుపోతున్నాయి. దీంతో కొత్త కొనుగోలుదారుల కోసం అన్వేషణ అవసరం అయింది. ఈ క్రమంలోనే చైనా ప్రధాన సంధానకర్తగా ఉద్భవించింది.భారత్ వల్ల కలిగే నష్టాలను భర్తీ చేయడానికి, రష్యా చైనాను ఆకర్షించడానికి అన్ని ప్రయత్నాలు చేసింది. రష్యా చైనా కోసం చమురు ధరలను భారీగా తగ్గించిందని రాయిటర్స్ నివేదించింది. భారత్ పూర్తిగా కొనుగోళ్లు ఆపేస్తే రష్యా చమురును కొనుగోలు చేసే ఏకైక ప్రధాన కొనుగోలుదారు చైనా మాత్రమే అవుతుంది. పాశ్చాత్య దేశాల ఆంక్షలతో సతమతమవుతున్న రష్యాకు ఇది చాలా క్లిష్టమైన సమయం. దాని చమురు ఓడల్లో పేరుకుపోతోంది. దానిని విక్రయించాల్సిన అవసరం ఉంది. దీంతో రష్యా చైనాకు చమురు ఎగుమతులపై డిస్కౌంట్లను పెంచింది. ఈ వారం చైనాకు రవాణా చేసిన రష్యన్ జురూరా బ్లెండ్ చమురుపై బ్యారెల్‌కు 9 డాలర్ల డిస్కౌంట్ ఇచ్చింది.రికార్డు స్థాయిలో కొనుగోళ్లుచౌక చమురు వరదలో చైనా సంచలనం సృష్టించింది. రష్యా, చైనా మధ్య చమురు వాణిజ్య చరిత్రలో జనవరి 2026 అతిపెద్ద నెల అని గణాంకాలు చెబుతున్నాయి. కెప్లర్ డేటా ప్రకారం.. జనవరిలో చైనా రష్యా నుండి సముద్ర మార్గం ద్వారా రోజుకు రికార్డు స్థాయిలో 1.7 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంది. ఇతర నివేదికలు ఈ సంఖ్యను రోజుకు 18.6 మిలియన్ బ్యారెళ్లుగా పేర్కొన్నాయి, ఇది మునుపటి సంవత్సరం రికార్డులన్నింటినీ బద్దలు కొట్టింది. చైనా స్వతంత్ర శుద్ధి కర్మాగారాలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాయి. వారు ఈ చమురును బాగా తగ్గింపుతో కొనుగోలు చేయడం ద్వారా తమ లాభాలను పెంచుకోవడమే కాకుండా, వారి వ్యూహాత్మక నిల్వలను కూడా బలోపేతం చ. పరిస్థితి ఎలా ఉందంటే, చైనా కంపెనీలు చౌకైన రష్యన్ చమురు కారణంగా ఇరాన్ నుండి కొనుగోళ్లను కూడా తగ్గించుకున్నాయి.

# పెట్టుబడి ట్రెండ్ మారింది..! FD నుంచి రిస్కీ ఇన్వెస్ట్‌మెంట్స్ వరకు.



కొన్నేళ్లుగా భారతీయ కుటుంబాలు తమ భవిష్యత్తును భద్రపరచుకోవడానికి బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఖీణలు), బంగారం, పొదుపు వంటి సాంప్రదాయ సాధనాలపై ఆధారపడుతున్నాయి. రాబడి, నష్టాలు రెండూ చాలావరకు స్థిరంగా ఉన్నాయి, దీనివల్ల ప్రణాళిక సులభతరం అయింది. కానీ ఇప్పుడు నిశ్శబ్ద మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబాలు అధిక రాబడిని అందించే పెట్టుబడి ఎంపికల వైపు మళ్లుతున్నాయి, అయినప్పటికీ అధిక నష్టాలు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్‌లు, స్టాక్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఇకపై నిపుణుల ప్రత్యేక డొమైన్ కాదు. సాధారణ కుటుంబాలు కూడా లెక్కించిన నష్టాలను తీసుకుంటున్నాయి. నిజమైన ఆర్థిక భద్రతను కొత్త కోణం నుండి చూస్తున్నాయి.ఖీణల నుండి మ్యూచువల్ ఫండ్ల వరకు.తరతరాలుగా భారతీయ కుటుంబాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటున్నాయి. తక్కువ రిస్క్, హామీ ఇవ్వబడిన రాబడి. అయితే సమస్య ఏమిటంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లు తరచుగా ద్రవ్యోల్బణాన్ని ఆలస్యపరుస్తాయి, దీర్ఘకాలిక సంపద సృష్టిని నిరోధిస్తాయి. మెరుగైన రాబడి కోసం ప్రజలు ఇప్పుడు మ్యూచువల్ ఫండ్‌లను ఎంచుకుంటున్నారు. ఉదాహరణకు హైదరాబాద్‌కు చెందిన ఒక ఐటీ ప్రొఫెషనల్ 7 శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టేవాడు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం అతను ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో నెలకు రూ.8,000 పెట్టుబడి పెట్టడం ప్రారంభించాడు. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, అతను ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే చాలా మెరుగైన 13 శాతం వార్షిక రాబడిని సంపాదించాడు.స్టాక్ మార్కెట్.ఒకప్పుడు స్టాక్ మార్కెట్ చాలా రిస్క్ తో కూడుకున్నదని భావించేవారు. ఇప్పుడు అవగాహనలు మారుతున్నాయి. గతంలో బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టిన ముంబై జంట గత సంవత్సరం ప్రధాన కంపెనీల షేర్లను కొనుగోలు చేశారు. రోజువారీ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ వారి పోర్ట్‌ఫోలియో దాదాపు 15 శాతం లాభపడింది.[illegible]లు మనం పెట్టుబడి పెట్టే విధానాన్ని మార్చాయి. ఢిల్లీకి చెందిన ఒక మార్కెటింగ్ ప్రొఫెషనల్ మూడు సంవత్సరాల క్రితం రూ.5,000 [illegible]ని ప్రారంభించాడు. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, నేడు అతని పోర్ట్‌ఫోలియో విలువ రూ.2 లక్షలకు పైగా ఉంది, ఇది పొదుపు ఖాతా కంటే చాలా మెరుగ్గా ఉంది.ఇప్పుడు ప్రజలు బంగారం, రియల్ ఎస్టేట్‌తో పాటు అంతర్జాతీయ నిధులు, జుఖీల వంటి వాటిలో పెట్టుబడిపెడుతున్నారు. కాస్త రిస్క్ ఉన్నా మంచి రాబడి పొందుతున్నారు. రిస్క్‌ను పూర్తిగా నివారించే బదులు, ఇప్పుడు దానిని వృద్ధికి ఒక సాధనంగా చూస్తున్నారు. కుటుంబాలు తమ పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు, సర్దుబాట్లు చేసుకుంటున్నారు. మరింత అవగాహన పెంచుకుంటున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# ఆ ప్రోగ్రాంలో 3 కోట్లు వచ్చాయా క్లారిటీ ఇచ్చిన జబర్దస్త్ నటుడు

కమెడియన్ సుదర్శన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కుటుంబం, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో ఆయన నెల్లూరుతో తన అనుబంధం, సినిమా పరిశ్రమలో ఎదురైన కొన్ని ఆసక్తికర సంఘటనలు, రాబోయే చిత్రం హే భగవాన్ విశేషాలను పంచుకున్నారు. సుదర్శన్ తన స్వస్థలం నెల్లూరుతో తనకు ఉన్న బలమైన బంధాన్ని వివరించారు. నెల్లూరుకు వెళ్లినప్పుడు తన స్నేహితుల నుంచి లభించే అభిమానం, మద్దతు అద్భుతంగా ఉంటాయని తెలిపారు. పరిశ్రమలో సగం మందికి తన పేరు నెల్లూరు సుదర్శన్ గానే తెలుసని ఆయన పేర్కొన్నారు. అయితే, గుండు సుదర్శన్ వంటి ఇతర నటుల వల్ల పేరు విషయంలో కొంత గందరగోళం ఏర్పడుతుందని, బుక్ మై షోలో కూడా తన ఫోటోకు బదులు వేరొక సుదర్శన్ ఫోటో వస్తుంటుందని సరదాగా పంచుకున్నారు. నెల్లూరులో తన స్నేహితుడు సునీల్ ప్రతి సినిమా విడుదలప్పుడు బ్యానర్లు ఏర్పాటు చేస్తారని, ప్రొడ్యూసర్లు, హీరోలు తన కోసం ప్రీమియర్ షో టికెట్లు ఇస్తారని తెలిపారు. తాను నటించిన సినిమాలలో దాదాపు 50 శాతం సినిమాలకు నెల్లూరులో ఒక షోను స్నేహితులు ఏర్పాటు చేస్తారని, సామజవరగమన వంటి చిత్రాలకు కూడా ఇదే మద్దతు లభించిందని చెప్పారు.తల్లిదండ్రులు తనపై ఎప్పుడూ ఎలాంటి ఒత్తిడి పెట్టలేదని, ప్రస్తుతం తన స్థానం చూసి చాలా సంతోషిస్తున్నారని సుదర్శన్ తెలిపారు. బయటవారు తమ అబ్బాయి ఎక్కడ అని అడిగినప్పుడు, సినిమా ఇండస్ట్రీలో అని చెప్పగానే పెద్దవారికి హీరో అనే భావన ఉంటుందని ఆయన అన్నారు. సినిమా పరిశ్రమలో కోట్లు సంపాదిస్తారనే అపోహ సమాజంలో ఉందని, తన కుటుంబ సభ్యులు కూడా అటువంటి ప్రశ్నలు ఎదుర్కొంటారని వివరించారు. అయితే, ఒక సినిమాకు ఎంత వస్తుంది, దాని తర్వాత వచ్చే గ్యాప్ వంటి పరిశ్రమలోని కష్టాలను తన తల్లిదండ్రులు, సోదరుడు అర్థం చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు.సుమ క్యాష్ ప్రోగ్రాంలో తాను ఐదు, ఆరు సార్లు పాల్గొన్నానని, ప్రతిసారి 70-80 లక్షలు "గెలుచుకున్నాను" అని సుదర్శన్ హాస్యంగా గుర్తుచేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు దీనిని నిజంగానే తాను సంపాదించిన డబ్బు అని నమ్ముతుంటారని, తాను దాదాపు మూడున్నర నుంచి నాలుగు కోట్ల రూపాయలు గెలుచుకున్నానని అనుకుంటారని నవ్వుతూ చెప్పారు. తాను కేవలం సరదాగా ఫ్లాట్లు కొంటున్నాను అని చెప్పానని, ప్రజలు దీనిని సీరియస్ గా తీసుకున్నారని అన్నారు.తన రాబోయే చిత్రం హే భగవాన్ గురించి మాట్లాడుతూ, ఇది ఒక డిఫరెంట్ బిజినెస్ నేపథ్యంలో సాగే రియల్ స్టోరీ లాంటిదని సుదర్శన్ వెల్లడించారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అని, హీరో సుహాస్ పక్కన తను ఫన్ క్యారెక్టర్‌లో కనిపిస్తానని చెప్పారు. టీజర్ విడుదలైనప్పటి నుంచి చిత్రంలో ఫాదర్ బిజినెస్ ఏమిటని ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, దీనిపై చాలా ఊహాగానాలు ఉన్నాయని తెలిపారు. గోటీలు బిజినెస్, బెగ్గర్స్ కాంట్రాక్టు, సెప్టిక్ ట్యాంక్ వంటి విభిన్న ఆలోచనలు వచ్చాయని, అయితే ఇది ఒక సర్ప్రైజ్ అని ఆయన అన్నారు. సినిమాను చూసిన తర్వాత తండ్రీ కొడుకుల బాండింగ్, బలమైన మహిళా పాత్రల అంశాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు గురిచేస్తాయని, వినోదాన్ని అందిస్తాయని సుదర్శన్ ఆశాభావం వ్యక్తం చేశారు. హే భగవాన్ అనే టైటిల్ సినిమాకు 200% సరిపోతుందని ఆయన నమ్మకంగా చెప్పారు.

# ఏడు ఫ్లాప్‌ల తర్వాత నాగార్జునకు హిట్ ఇచ్చిన చిత్రం



అక్కినేని నాగార్జున సూపర్ హిట్ చిత్రం 'ప్రెసిడెంట్ గారి పెళ్ళాం' వెనుక స్టోరీని రచయిత తోటపల్లి మధు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వివరించారు. 90వ దశకం ఆరంభంలో తాను చాలా బిజీగా ఉన్న సమయంలో, చిరంజీవి కోసం ఒక గ్రామీణ నేపథ్యం కలిగిన విభిన్నమైన కథను సిద్ధం చేయాలనే ఆశ మధుకు ఉండేదట. అక్కినేని నాగేశ్వరరావు నటించిన మంచి రోజులు వచ్చాయి చిత్రం నుంచి ఒక ఔట్‌లైన్‌ను తీసుకొని, రెండవ భాగాన్ని పూర్తిగా మార్చి, కొత్త పాత్రలతో ఈ కథను తీర్చిదిద్దారు. మొదట ఈ కథను కోదండరామిరెడ్డికి వివరించగా, ఆయన దీనిని పెద్ద హీరోలకు కాకుండా చిన్న హీరోలకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు. కొంతకాలం తర్వాత నిర్మాత దొరస్వామిరాజు నుంచి పిలుపు వచ్చింది. నాగార్జున కోసం కథ చెప్పమని అడగగా, మధు వెంటనే అంగీకరించారు. విమాన ప్రయాణంలోనే దొరస్వామిరాజుకు కథా వివరించగా, ఆయనకు బాగా నచ్చింది. అప్పట్లో కథ చెప్పకముందే అడ్వాన్స్ తీసుకునే అలవాటు మధుకు ఉండగా, దొరస్వామిరాజు వెంటనే అడ్వాన్స్ ఇచ్చారు. హైదరాబాద్ చేరుకున్నాక, అన్నపూర్ణ స్టూడియోలో వెంకట్ అక్కినేని, దొరస్వామిరాజు, కోదండరావి ంరెడ్డిలకు కథను వివరించారు. మధు తన స్పాట్ ఇంప్రొవైజేషన్ నైపుణ్యంతో, డైలాగులతో సహా నాగార్జునకు 1 గంట 45 నిమిషాల పాటు కథను వివరించారు. నాగార్జున ఈ కథ విని ఎంతో హ్యాపీగా ఫీల్ అయ్యి, మధును కౌగిలించుకుని, ఈ సినిమా మాత్రమే కాదు, నా తదుపరి చిత్రాలకు కూడా మీరే రాయాలి అని కోరారు. అలాగే మద్రాసు నుంచి హైదరాబాద్ వచ్చేయమని పదేపదే చెప్పారు.ఈ చిత్రంలో నాదముని అనే పాత్రను తాను సృష్టించినప్పుడు, ఆ పాత్రను కోట శ్రీనివాసరావు చేయాలనుకున్నట్లు మధు తెలిపారు. అయితే, నాగార్జున మాత్రం కోట కాదు.. తాను చేస్తే చాలా బాగుంటుంది అని మధును బలవంతం చేశారట. తనకున్న కమిట్‌మెంట్ల కారణంగా(ఏడాదికి 20 చిత్రాలు రాయాలి), మధు సున్నితంగా తిరస్కరించారు. ఈ చిత్రంలో చంద్రమోహన్ పాత్ర ప్రాధాన్యతను మధు నొక్కి చెప్పారు. ఈ సినిమా తీస్తే చంద్రమోహన్ కోసమే తీయాలి అని పట్టుబట్టి, కోదండరామిరెడ్డితో చంద్రమోహన్‌ను ఎంపిక చేయించారు. మా అమ్మ నాన్న పెరుమాళ్ళు, మా ముత్తాత నాగయ్య లాంటి డైలాగులు చంద్రమోహన్ చెబితేనే సహజంగా ఉంటాయని మధు వివరించారు.దొరస్వామిరాజు తనకు మద్రాసులో పాండి బజార్‌లో ఫ్లాట్ కొనుక్కోవడానికి డబ్బు ఇచ్చిన కృతజ్ఞతతో మధు గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రానికి కన్నడ రీమేక్ హక్కుల విషయంలో దొరస్వామిరాజు మధుకు అదనంగా రెండు లక్షలు చెల్లించి, హక్కులు తీసుకున్నారని, అయితే 1992లో కన్నడలో రీమేక్‌లు చేయకూడదని ఒక రూల్ ఉండటంతో రీమేక్ ఆగిపోయిందని మధు తెలిపారు. ఆ తర్వాత సాయిప్రకాశ్ అనే దర్శకుడు అడగగా, మధు హళ్లి హీరో పేరుతో శివరాజ్ కుమార్ హీరోగా అదే కథను మార్చి కన్నడలో చేసి విజయం సాధించారు. దొరస్వామిరాజు డబ్బుకు ఆశపడకుండా, మీరు సొంతంగా చేసుకోండి అని చెప్పిన మంచితనానికి మధు ఎంతో రుణపడి ఉన్నారట. ప్రెసిడెంట్ గారి పెళ్ళాం అద్భుతమైన టీమ్ వర్క్‌తో రూపొందిన గొప్ప చిత్రమని తోటపల్లి మధు ఈ సందర్భంగా ప్రశంసించారు.



# ఇండస్ట్రీని మార్చేస్తున్న వైరల్ వయ్యారి?

శ్రీలీలకు టాలీవుడ్‌లో అవకాశాలు ఇక రానట్లేనా..? అందుకే ఆమె ఇండస్ట్రీ మార్చేస్తున్నారా..? ఇకపై అమ్మడి ఫోకస్ అంతా చెన్నైపైనే ఉండబోతుందా..? అందుకే తెలుగు కాదని తమిళ సినిమాలపై ఎక్కువగా కాన్సన్ట్రేట్ చేస్తున్నారా..? అసలేంటి సంగతి.. తెలుగమ్మాయికు తమిళ ఇండస్ట్రీ కలిసొస్తుందా..? చూద్దాం.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఈ బ్యూటీ ఎంతో మంది మదిని దోచేసింది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన నటన, అందం, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఈ బ్యూటీ ఎంతో మంది మదిని దోచేసింది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన నటన, అందం, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసి తన నటతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించినప్పటికీ, అవి చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలాయి. దీంతో కొన్ని రోజుల పాటు ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గాయి, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మళ్లీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. సక్సెస్ ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా అవకాశాలు క్యూ కట్టాయి.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసి తన నటతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించినప్పటికీ, అవి చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలాయి. దీంతో కొన్ని రోజుల పాటు ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గాయి, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మళ్లీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. సక్సెస్ ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా అవకాశాలు క్యూ కట్టాయి.శ్రీలీలకు తెలుగులో రావాల్సిన దానికంటే ఎక్కువ గుర్తింపే వచ్చింది.. కొన్నిసార్లు విజయాలు తక్కువగానే ఉన్నా అవకాశాలు మాత్రం అదిరిపోయాయి. రెండేళ్ళ పాటు గుక్క తిప్పుకోకుండా సినిమాలు చేసారు ఈ బ్యూటీ. ఈ మధ్యే కాస్త ఖాళీగా మారిపోయారు ఈ డాక్టర్ గారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా.శ్రీలీలకు తెలుగులో రావాల్సిన దానికంటే ఎక్కువ గుర్తింపే వచ్చింది.. కొన్నిసార్లు విజయాలు తక్కువగానే ఉన్నా అవకాశాలు మాత్రం అదిరిపోయాయి. రెండేళ్ళ పాటు గుక్క తిప్పుకోకుండా సినిమాలు చేసారు ఈ బ్యూటీ. ఈ మధ్యే కాస్త ఖాళీగా మారిపోయారు ఈ డాక్టర్ గారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా.ఉస్తాద్ కూడా ఇప్పుడు సైన్ చేసిన సినిమా కాదు.. ఏడాదిన్నర కిందే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు శ్రీలీల. ఇది మినహా తెలుగులో పెద్దగా సినిమాలు చేయట్లేదు ఈ బ్యూటీ. పైగా వరస ఫ్లాపులు బాగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ టైమ్‌లో శ్రీలీల ఫోకస్ అంతా తమిళ, హిందీ వైపు వెళ్తుంది. ఇప్పటికే తమిళంలో పరాశక్తితో డెబ్యూ చేసారు శ్రీలీల.ఉస్తాద్ కూడా ఇప్పుడు సైన్ చేసిన సినిమా కాదు.. ఏడాదిన్నర కిందే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు శ్రీలీల. ఇది మినహా తెలుగులో పెద్దగా సినిమాలు చేయట్లేదు ఈ బ్యూటీ. పైగా వరస ఫ్లాపులు బాగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ టైమ్‌లో శ్రీలీల ఫోకస్ అంతా తమిళ, హిందీ వైపు వెళ్తుంది. ఇప్పటికే తమిళంలో పరాశక్తితో డెబ్యూ చేసారు శ్రీలీల.పరాశక్తి ఫ్లాప్ అయినా.. తమిళం నుంచి శ్రీలీలకు ఆఫర్స్ మొదలయ్యాయి. తాజాగా ధనుష్, రాజ్ కుమార్ పెరియసామి సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఈ భామ. మరిన్ని సినిమాలు కూడా ఈ భామ చెంతకు వస్తున్నాయి. గతంలో కృతి శెట్టి, తమన్నా, మీనాక్షి చౌదరి ఇలా చాలా మంది హీరోయిన్లు ముందు తెలుగు.. ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యారు.పరాశక్తి ఫ్లాప్ అయినా.. తమిళం నుంచి శ్రీలీలకు ఆఫర్స్ మొదలయ్యాయి. తాజాగా ధనుష్, రాజ్ కుమార్ పెరియసామి సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఈ భామ. మరిన్ని సినిమాలు కూడా ఈ భామ చెంతకు వస్తున్నాయి. గతంలో కృతి శెట్టి, తమన్నా, మీనాక్షి చౌదరి ఇలా చాలా మంది హీరోయిన్లు ముందు తెలుగు.. ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యారు.



# పింక్ డ్రెస్‌లో క్యూట్‌గా.. ఈషా రెబ్బా బ్యూటిఫుల్

ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అందచందాలతో అందరి మనసు దోచే ముద్దుగుమ్మ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా పింక్ డ్రెస్‌లో తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల చిన్నది ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మతి పోగొడుతుంది. తాజాగా పింక్ డ్రెస్‌లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.అందాల చిన్నది ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మతి పోగొడుతుంది. తాజాగా పింక్ డ్రెస్‌లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే అయినా తన అంద చందాల మంది ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతక ముందు అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ స్టార్ట్ చేసింది.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే అయినా తన అంద చందాల మంది ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతక ముందు అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ స్టార్ట్ చేసింది.ఇక ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా మెరవగా, చాలా సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా, కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిసింది. తన నటనతో ఎంతో మంది మదిని దోచుకుంది. ఇక ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా మెరవగా, చాలా సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా, కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిసింది. తన నటనతో ఎంతో మంది మదిని దోచుకుంది.ముఖ్యంగా తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని చెప్పాలి. దీంతో తమిళ, మలయాళం వైపు వెళ్లి అక్కడే వరసగా సినిమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ తెలుగులో ఓం శాంతి శాంతి శాంతి: మూవీలో నటించి, మరోసారి తెరపై సందడి చేసింది.ముఖ్యంగా తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని చెప్పాలి. దీంతో తమిళ, మలయాళం వైపు వెళ్లి అక్కడే వరసగా సినిమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ తెలుగులో ఓం శాంతి శాంతి శాంతి: మూవీలో నటించి, మరోసారి తెరపై సందడి చేసింది.ఈ ముద్దుగుమ్మ వరస సినిమాలతో బిజీగా ఉంటూనే, ఓ వైపు సోషల్ మీడియాలో కూడా

# హోటల్‌లో మంచు లక్ష్మికి చేదు అనుభవం



టాలీవుడ్ ప్రముఖ నటి ఇప్పుడు పెద్దగా సినిమాల్లో నటించడం లేదు. టీవీ షోలోనూ పెద్దగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఎక్కువగా ముంబైలోనే ఉంటోన్న ఈ ముద్దుగుమ్మ అప్పుడప్పుడు మాత్రమ హైదరాబాద్ కు వస్తోంది. ఈ క్రమంలో తాజాగా చెన్నైకు వెళ్లిన మంచు లక్ష్మికి అక్కడి ఓ హోటల్ లో చేదు అనుభవం ఎదురైంది. ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) లో ఒక వీడియోను షేర్ చేసిన మంచు లక్ష్మి.. అందులో ఇలా చెప్పుకొచ్చింది. ' చెన్నైలోని గ్రీన్ పార్క్ హోటల్ లో ఎదురైన అనుభవంతో నేను పూర్తిగా నిరాశ చెందాను. నేను ప్రపంచం లో ఎన్నో ప్లేస్ లకు వెళ్లాను. ఎక్కడా ఇలాంటి రూల్స్ చూడలేదు. హోటల్ లోకి కనీసం నా కెమెరా మెన్ ను కూడా అనుమతించలేదు. ఇక్కడ కెమెరాలకు హోటల్ రూంలోకి అనుమతించమన్నారు. అయితే కెమెరాలను అనుమతించం అని నాకు ఎక్కడా ప్రకటనలు కూడా కనిపించలేదు. ఇక్కడి మేనేజర్ ప్రవర్తన కూడా దురుసుగా ఉంది. సిబ్బంది ప్రవర్తన సైతం అలాగే ఉంది.ఇలాంటి అనుభవం ఎదురైంది. దీనిపై యాజమాన్యం స్పందించి మళ్లీ ఇలాంటివి జరగకుండా చూడాలి' అని కోరింది మంచు లక్ష్మి. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు.

# నేను తీసిన సినిమాల్లో ఆ రెండే చెత్త సినిమాలు.. డైరెక్టర్ కృష్ణవంశీ



దర్శకుడు కృష్ణవంశీ తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదురైన అనుభవాలను, చిత్రాల వెనుక ఉన్న వాస్తవాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన 20 చిత్రాలలో కొన్నింటిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా, మొగుడు చిత్రంపై ఆయన తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. మొదట్లో ఈ సినిమాపై ఎంతో ఓపెన్‌గా, నమ్మకంతో ఉన్నానని, అయితే తర్వాత అది "భగవంతుడా ఎప్పుడు అయిపోతుందా" అనిపించేలా మారిందని అన్నారు. ఈ చిత్రం అనుకున్న విధంగా రాకపోవడానికి "కొంతమంది మనుషులు, వాళ్ళ మనస్తత్వాలు, వాళ్ళ ఎక్రియేటర్ ఆలోచనలపై 100% ప్రభావం చూపుతాయని, స్టోరీ లైన్, మేకింగ్‌ను కూడా మారుస్తాయని ఆయన చెప్పారు. "ఒకడి మోసం వల్ల ఆ సినిమా ఒప్పుకోవాల్సి వచ్చింది, చేయాల్సి వచ్చింది" అని మొగుడు అనుభవాన్ని వివరించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861